http://www.agnidharanews.com

# అగ్నిధార

శనివారం 1 మార్చి 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## మార్చి 15 కల్లా బీజేపీకి కొత్త అధ్యక్షుడు

- దక్షిణాదికి బీజేపీ అధ్యక్ష పదవి ఇవ్వడం జరిగితే పలువురి పేర్లు పరిశీలించే అవకాశం
- నూతన సారథి పేరును మార్చి 15వ తేదీలోగా పార్టీ అధిష్ఠానం ప్రకటించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం
- పార్టీ సంస్థాగత ఎన్నికలు 12 రాష్ట్రాల్లో పూర్తికాగా, మరో 6 రాష్ట్రాల్లో పార్టీ విభాగం చీఫ్‌లను ఎన్నుకోవాల్సి ఉంది.
- ఆ ప్రకారం జాతీయ అధ్యక్షుడి ఎన్నిక కోసం మరో 6 రాష్ట్రాల్లో యూనిట్ చీఫ్‌లను ఎన్నుకునేందుకు కసరత్తు


# బెదిరిస్తే బెదరడానికి ఎవరూ లేరు

- కిషన్ రెడ్డి సైందవ పాత్ర పోషిస్తున్నారు
- బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇద్దరు చీకటి మిత్రులు
- రాష్ట్ర ప్రభుత్వం అడుగుతోన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇస్తేనే కిషన్ రెడ్డి తెలంగాణకు రావాలి
- కేంద్రం ప్రత్యేకంగా తెలంగాణకు ఇచ్చింది ఏమీ లేదు
- కాంగ్రెస్ పార్టీ నిర్మాణం ద్వారా బలమైన పునాదులు వేస్తాం
- రాహుల్ గాంధీని ప్రధాన మంత్రినిచేసే వరకు విశ్రమించవద్దు: రేవంత్ రెడ్డి
- పదవులు రాని వారు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదన్న ముఖ్యమంత్రి
- కష్టపడే వారికి పదవులు తప్పకుండా వస్తాయి
- పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నామన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి బెదిరిస్తే బెదరడానికి ఇక్కడ ఎవరు లేరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కిషన్ రెడ్డి సైందవ పాత్ర పోషిస్తున్నారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇద్దరు చీకటి మిత్రులు అని అభివర్ణించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అడుగుతోన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇస్తేనే తెలంగాణకు రావాలని కిషన్ రెడ్డికి ఆయన సవాల్ విసిరారు. కేంద్రం ప్రత్యేకంగా తెలంగాణకు ఇచ్చింది ఏమీ లేదన్నారు. ఇన్ని సార్లు ముఖ్యమంత్రి వచ్చి అడుగుతోన్నా.. మీ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు మాత్రం తమను ఎందుకు అడగడం లేదని మోదీ కేబినెట్‌లోని మంత్రులు అంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్మాణం ద్వారా బలమైన - మిగతా3లో




## మార్చి 15 నుంచి స్పేడెక్స్ ప్రయోగాలు తిరిగి ప్రారంభం

- ఇస్రో ఛీఫ్ నారాయణన్..
- "ప్రస్తుతం ఇంటిగ్రేటెడ్ ఉపగ్రహం దీర్ఘవృత్తాకార కక్ష్యలో ఉంది
- కాబట్టి, ప్రతి రెండు నెలలకు ఒకసారి మాకు ప్రయోగానికి 10-15 రోజులు అనుకూలిస్తాయి ప్రస్తుతం ఉపగ్రహాలను వేరు చేయడానికి, రీడాక్ చేయడానికి 'సిమ్యులేషన్' ప్రయోగాలను నిర్వహిస్తున్నాము.



## శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాలంటూ

# విద్యార్థులకు పిలుపు

- రక్షణ శాఖ చారిత్రాత్మక విజయాల్లో కేంద్రం విశేష పాత్ర పోషిస్తుందని
- సైన్స్ అండ్ టెక్నాలజీలో వచ్చే మార్పుల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి
- యూపీఐ లావాదేవీలలో భారత్ నేడు అగ్రగామిగా ఉంది
- గతేడాది అంటే.. 2024లో భారత్‌లో మాత్రమే రూ. 171 బిలియన్ల లావాదేవీలు జరిగాయి
- కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- దేశ రక్షణ బాధ్యత యువతీయువకులపైన ఉంది: రేవంత్ రెడ్డి



## ముంబై తీరంలో ఘోర ప్రమాదం..

- జాలర్లను రక్షించిన సైన్యం
- జాలర్లతో వెళ్లిన ఓ బోటు మంటల్లో చిక్కుకుంది
- భారత సైన్యం సకాలంలో స్పందించడంతో అందులో ఉన్నవాళ్లంతా ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడ్డారు.

## కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చే వారికి

# అండగా ఉంటాం

- ప్రతి నియోజకవర్గంలో మినీ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తామన్న మంత్రి
- ఎస్సీ, ఎస్టీలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్న మంత్రి
- ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూనే సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించామన్న మంత్రి



హైదరాబాద్

స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులను అందిస్తామని, కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఫిక్కిలో నిర్వహించిన తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రైజెస్ సదస్సుకు ఆయన ముఖ్య - మిగతా3లో



## ట్రాఫిక్ జామ్‌లు, చొరబాటుదార్లపై కొరడా..

- ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితిపై అమిత్‌షా సమీక్ష
- దేశంలోకి బంగ్లాదేశ్, రోహింగ్యా చొరబాటుదారులకు సహకరించే నెట్‌వర్క్‌పై కఠిన చర్యలు
- అక్రమ ప్రవేశానికి డాక్యుమెంట్లు సృష్టించి, ఇక్కడే ఉండేలా సహకరిస్తున్న నెట్‌వర్క్‌పై ఉక్కుపాదం మోపాలి
- నార్కోటిక్ కేసులను సీరియస్‌గా తీసుకుని నెట్‌వర్క్ మొత్తాన్ని ధ్వంసం చేయాలి

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం

# విషాదాంతం!

- టన్నెల్‌లో తప్పిపోయిన 8 మంది కార్మికుల మృతదేహాలను గుర్తింపు
- టీబీఎం మిషన్‌ను దక్షిణ మధ్య రైల్వే నిపుణులు ప్లాస్మా గ్యాస్ కట్టర్స్‌తో కట్టింగ్ చేశారు
- బురద, శిథిలాల తొలగింపు చర్యలు చేపట్టగా ఆ కార్మికుల మృతదేహాలు బయటపడ్డాయి
- దాదాపు మూడు మీటర్ల లోతు మట్టిలో మృతదేహాలను ఉన్నట్లు గుర్తింపు
- జీపీఆర్ టెక్నాలజీ ద్వారా మృతదేహాల గుర్తింపు



నాగర్ కర్నూల్, మహబూబ్‌నగర్

ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం విషాదాంతమైంది. శుక్రవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో తప్పిపోయిన 8 మంది కార్మికుల మృతదేహాలను గుర్తించారు. ఏడో రోజు రెస్క్యూ ఆపరేషన్ లో భాగంగా శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగంలో గల్లంతైన కార్మికుల జాడ తెలుసుకోవడానికి చేపట్టారు. . టీబీఎం మిషన్‌ను దక్షిణ మధ్య రైల్వే నిపుణులు ప్లాస్మా గ్యాస్ కట్టర్స్‌తో కట్టింగ్ చేశారు. బురద, శిథిలాల తొలగింపు చర్యలు చేపట్టగా ఆ కార్మికుల మృతదేహాలు బయటపడ్డాయి. ఈరోజు కార్మికుల జాడ కోసం అత్యాధునిక 'గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ - మిగతా3లో

# మార్చి 15 కల్లా బీజేపీకి కొత్త అధ్యక్షుడు



**న్యూఢిల్లీ:** బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వారసుని ఎన్నికపై కసరత్తు జరుగుతోంది. నూతన సారథి పేరును మార్చి 15వ తేదీలోగా పార్టీ అధిష్ఠానం ప్రకటించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. పార్టీ సంస్థాగత ఎన్నికలు 12 రాష్ట్రాల్లో పూర్తికాగా, మరో 6 రాష్ట్రాల్లో పార్టీ విభాగం చీఫ్‌లను ఎన్నుకోవాల్సి ఉంది.

బీజేపీ రాజ్యాంగం ప్రకారం జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియ ప్రారంభించడానికి ముందు సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంది. ఆ ప్రకారం జాతీయ అధ్యక్షుడి ఎన్నిక కోసం మరో 6 రాష్ట్రాల్లో యూనిట్ చీఫ్‌లను ఎన్నుకునేందుకు కసరత్తు జరుగుతోందని చెబుతున్నారు. ఇందులో భాగంగా వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్న తమిళనాడు, పశ్చిమబెంగాల్, అసోం, గుజరాత్ రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రణాళికలను పార్టీ చేపట్టినట్టు తెలుస్తోంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరగాల్సి ఉండటంతో ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చని చెబుతున్నారు. కాగా, పార్టీ జాతీయ అధ్యక్షుడి పేరును సూచించాల్సిందిగా ఆయా రాష్ట్రాల ఇన్‌చార్జ్‌లను అధిష్ఠానం ఇప్పటికే కోరినట్టు తెలుస్తోంది. అయితే ఇటీవల కాలంలో బీజేపీ అనూహ్య నిర్ణయాలు తీసుకుంటున్నందున పార్టీ అధ్యక్ష పదవికి ఎవరికి దక్కుతుందనే విషయం చివరివరకూ ఉత్కంఠగా ఉండవచ్చని చెబుతున్నారు. కొత్త నాయకుడికి ఇటు పార్టీతోనూ, ఆర్ఎస్ఎస్‌తోనూ సత్సంబంధాలు ఉండటంతో పాటు కుల ప్రాతినిధ్యం, రీజనల్ డైనమిక్స్ వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా 2019లో పగ్గాలు చేపట్టగా, 2020లో లాంఛనంగా ఎన్నికయ్యారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఆయన పదవీకాలం 2024 జూలై వరకూ పొడిగించారు. నడ్డాను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుని ఆరోగ్యశాఖను అప్పగించినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల క్రమంలో ఆయన జాతీయ అధ్యక్షుడిగా కూడా కొనసాగుతూ వచ్చారు. పార్టీ రాజ్యాంగం ప్రకారం ఒకరికి ఒకే పదవి ఉండాలనే క్రమంలో కొత్త నాయకుడికి బాధ్యత అప్పగించేందుకు బేజీపీ అధిష్ఠానం తాజాగా కసరత్తు చేస్తోంది.


**దక్షిణాదికి అవకాశం?**

పార్టీ కొత్త అధ్యక్షుడిగా ఈసారి దక్షిణాది రాష్ట్రాలకు అవకాశం ఉండవచ్చనే ఒక ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో బీజేపీ బలం పెంచుకుంటూ ముందుకెళ్తుండగా, ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ప్రభుత్వంతో కలిసి అధికారం పంచుకుంటోంది. ఈక్రమంలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ఒకరికి పార్టీ అధ్యక్ష పగ్గాలు అప్పగించే అవకాశాలు ఉండవచ్చని అంటున్నారు. గతంలోనూ దక్షిణాదికి ప్రాధాన్యత కల్పించిన సందర్భాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెదిన బంగారు లక్ష్మణ్ 2000-2001 మధ్య పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. అనంతరం తమిళనాడుకు చెందిన జానా కృష్ణమూర్తి 2001-2002 మధ్య, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎం.వెంకయ్యనాయుడు 2002-2004 మధ్య పార్టీ అధ్యక్ష పగ్గాలు చేపట్టారు.

**రేసులో ఎవరు?**

దక్షిణాదికి బీజేపీ అధ్యక్ష పదవి ఇవ్వడం జరిగితే పలువురి పేర్లు పరిశీలించే అవకాశం ఉంది. వారిలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, డాక్టర్ కె.లక్ష్మణ్ - ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, వనతి శ్రీనివాసన్- మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు ఉండవచ్చు. మహిళా నేతకు అధ్యక్ష పగ్గాలు అప్పగిస్తే మాత్రం ఒక మహిళకు బీజేపీ మొదటిసారి పార్టీ పగ్గాలు అప్పగించినట్టవుతుంది.

## మార్చి 15 నుంచి స్పేడెక్స్ ప్రయోగాలు తిరిగి ప్రారంభం..




భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మార్చి 15 నుంచి 'స్పాడెక్స్' మిషన్ కింద మళ్ళీ ప్రయోగాలు ప్రారంభించనుందని.. ఇస్రో చీఫ్ వి. నారాయణన్ వెల్లడించారు. గతనెల జనవరి 16, 2025న తొలిసారి నింగిలో ఉపగ్రహాలను ఇస్రో విజయవంతంగా అనుసంధానం చేయడంతో.. ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇస్రో మళ్లీ స్పేడెక్స్ కింద మార్చి 15 నుంచి ప్రయోగాలు మొదలుపెట్టనుంది. ఈ సారి భవిష్యత్ ప్రాజెక్టులను దృష్టిలో ఉంచుకుని సాంకేతిక పరిజ్ఞానాలను సమకూర్చుకునేందుకు.. చేజర్, టార్గెట్ అనే రెండు ఉపగ్రహాలను వేరు చేసి తిరిగి కలిపేందుకు ప్రయత్నించబోతోంది.

**అసలు ప్రయోగం మార్చి 15 నుంచి.. ఇస్రో చీఫ్..**

"ప్రస్తుతం ఇంటిగ్రేటెడ్ ఉపగ్రహం దీర్ఘవృత్తాకార కక్ష్యలో ఉంది. కాబట్టి, ప్రతి రెండు నెలలకు ఒకసారి మాకు ప్రయోగానికి 10-15 రోజులు అనుకూలిస్తాయి. ప్రస్తుతం ఉపగ్రహాలను వేరు చేయడానికి, రీడాక్ చేయడానికి 'సిమ్యులేషన్' ప్రయోగాలను నిర్వహిస్తున్నాము. ఇప్పటికే ఒక ప్రణాళిక సిద్ధం చేశాం. మార్చి 15 నుంచి 'స్పేడెక్స్' ఉపగ్రహాలపై ప్రయోగాలు చేపడతామని" ఇస్రో చైర్మన్ వి నారాయణన్ జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పేర్కొన్నారు. గతేడాది డిసెంబర్ 30న ఇస్రో 'స్పాడెక్స్' మిషన్‌ను ప్రారంభించింది. అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను డాక్ చేసే ప్రయోగాన్ని ప్రదర్శించడానికి ఇస్రో అప్పుడు 'స్పాడెక్స్01, 'స్పాడెక్స్02 అనే రెండు ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. అనేక ప్రయత్నాల తర్వాత ఇస్రో 2025 జనవరి 16న ఈ విజయాన్ని సాధించింది.

## కుంభమేళలో 65 కోట్ల మంది...

# ఎలా లెక్కించారంటే..



**లక్నో :** ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ మహా కుంభ్‌నగర్‌లో నిర్వహించిన మహా కుంభమేళా ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా కుంభమేళాను యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం.. చిన్న చిన్న ఆటంకాలు మినహా ఘనంగా పూర్తి చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనంగా రికార్డు సృష్టించిన ఈ ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాకు 65 కోట్లకుపైగా మంది భక్తులు వచ్చినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ సంఖ్య.. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత్, చైనాల తర్వాత ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే అసలు ఈ 65 కోట్లకుపైగా మంది భక్తులు.. ప్రయాగ్‌రాజ్ వచ్చారని.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఎలా లెక్కించింది అనేది ఇప్పుడు తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.మహా కుంభమేళా నిర్వహణలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను యూపీ ప్రభుత్వం విస్తృతంగా ఉపయోగించింది. 4 వేల ఎకరాల వైశాల్యంలో 2750 సీసీ కెమెరాలను 24 గంటలు పనిచేశాయి. వాటిలో 250 ఏఐ ఆధారిత కెమెరాలు ఉన్నాయి. ఇవన్నీ సమాచారాన్ని కమాండ్ సెంటర్ కు నిరంతరం అందించాయి. ఎంతమంది వస్తున్నారు,పార్కింగ్ స్థలంలో వాహనాలు సంఖ్య, కూడళ్లలో రద్దీ పరిస్థితి ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా ఏర్పాట్లు చేశారు.అయితే మహా కుంభమేళాకు భక్తులు వచ్చే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్-ఏఐతో కూడిన సీసీటీవీలతో నిఘా ఏర్పాటు చేశారు. వీటి వల్ల రోజువారీగా మహా కుంభమేళాకు ఎంత మంది భక్తులు వచ్చారు అనేది లెక్కించారు. కుంభమేళాకు వచ్చే భక్తుల సంఖ్యను కచ్చితంగా లెక్కించడానికి ఏఐని ఉపయోగించినట్లు డివిజనల్ కమిషనర్ విజయ్ విశ్వాస్ వెల్లడించారు. అయితే ఈ ఏడాది జనవరి 13వ తేదీన ప్రారంభం అయిన మహా కుంభమేళా 45 రోజుల పాటు సాగి.. బుధవారం(ఫిబ్రవరి 26) మహా శివరాత్రి సందర్భంగా ముగిసింది. కానీ రద్దీగా గుంపులు గుంపులుగా ఉండే జనాన్ని లెక్కించేందుకు ఈ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించడం ఏడాది ముందు నుంచే ప్రారంభించినట్లు తెలిపారు. అయితే ఈ ఏఐ ద్వారా , జన సాంద్రతను అంచనా వేయడానికి 2024 మాఘ మేళా నుంచే వీడియో ఫుటేజ్‌పై ట్రైనింగ్ చేసినట్లు పేర్కొన్నారు.ఇక మొట్టమొదటిసారి అండర్ వాటర్ డ్రోన్లను అధికారులు.. ఈ మహా కుంభమేళాలో ఉపయోగించారు. గంగా, యమునా, సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు ఈ అండర్ వాటర్ డ్రోన్లు ఎంతో ఉపయోగపడ్డాయి. ఈ ఏఐ కెమెరాలను మహా కుంభమేళా జరిగే మహా కుంభ్ నగర్ మొత్తం ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు రియల్ టైమ్ డేట్ ట్రాన్స్‌ఫర్ కోసం ఆ కెమెరాలన్నింటిని ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ ద్వారా సెంట్రల్ సర్వర్లకు లింక్ చేశారు.ఈ క్రమంలోనే ఆ వీడియో ఫుటేజీని ప్రాసెస్ చేయడానికి రెండు ఏఐ మోడల్స్ కలిసి పనిచేశాయి. అందులో ఒకటి మొత్తంగా జనసాంద్రత ఎంత ఉందో అంచనా వేయడానికి.. మరో ఏఐ మోడల్.. గుంపులోని ప్రతీ ఒక్కరి కదలికలను ట్రాక్ చేయడానికి ఉపయోగించారు. ప్రత్యేకంగా రూపొందించిన అల్గారిథమ్ ద్వారా కెమెరాల్లో రికార్డ్ అయిన రా డేటాను ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా సేకరించిన డేటాతో పోల్చి ప్రాసెస్ చేశారు. ఆ తర్వాత తుది సమాచారాన్ని ప్రయాగ్‌రాజ్‌లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన డ్యాష్ బోర్డ్‌పై డిస్ ప్లే చేశారు.అయితే ఈ ఏఐ వ్యవస్థ రెండింటిపై ఆధారపడి భక్తులను లెక్కించింది. ప్రత్యేకమైన జోన్లను స్కాన్ చేసి.. ఒక్కో ఫ్రేమ్‌లో ఉన్న వ్యక్తుల సంఖ్యను విశ్లేషించి.. రియల్ టైమ్ క్రౌడ్ పరిమాణాన్ని అంచనా వేయడానికి వివిధ రకాల కెమెరాల నుంచి ఇన్‌పుట్‌లను తీసుకుని క్రౌడ్ డెన్సిటీ మ్యాప్‌లను సృష్టించింది. ఇక మరొకటి ఏంటంటే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద కెమెరాలను ఉపయోగించి ప్రతి వ్యక్తి గుర్తించడం. ఈ గణాంకాలను పోలీసులు, అధికారులు, నిపుణులు ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ.. తొక్కిసలాటలు, బారికేడ్లను దాటుకుని పోవడం, రద్దీని నియంత్రించడం, భద్రతా ఉల్లంఘనలను గుర్తించడం చేశారు.

## ముంబై తీరంలో ఘోర ప్రమాదం





**ముంబై:** అరేబియా సముద్రంలో ఘోర ప్రమాదం తప్పింది. శుక్రవారం ఉదయం జాలర్లతో వెళ్లిన ఓ బోటు మంటల్లో చిక్కుకుంది. అయితే భారత సైన్యం సకాలంలో స్పందించడంతో అందులో ఉన్నవాళ్లంతా ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడ్డారు. శుక్రవారం వేకువజామున రాయ్‌గఢ్ జిల్లా అక్షి అలీబాగ్ వద్ద సముద్రంలో ఈ ఘటన చోటు చేసుకుంది. మంటలు చెలరేగి బోటు నుంచి పొగ వస్తుండడం గమనించిన స్థానికులు అధికారులకు సమాచారం అందించారు. అప్రమత్తమైన ఇండియన్ కోస్ట్ గార్డ్, ఇండియన్ నేవీలు సంయుక్తంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించాయి. బోటులో చిక్కుకున్న జాలర్లను క్షేమంగా బయటకు తెచ్చాయి. బోటు 80 శాతం కాలిపోగా.. 20 మంది జాలర్లు ప్రమాదం నుంచి బయటపడినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదానికి గురైన బోటు స్లాకరక్షి గ్రామానికి చెందిన రాకేష్ మూర్తికి చెందిందిగా నిర్ధారించారు. ప్రమాదానికి గల కారణాలపై స్పష్టత రానప్పటికీ. . షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నారు.

## యూ ట్యూబ్ గ్రామం

## 6000 మంది జనాభాకు 1100 చానెల్స్

**రాయ్ పూర్ :** ఆ ఊళ్లోకి వెళ్తే ప్రతీ వీధిలోనూ ఎవరో ఒకరు కెమెరాలు పెట్టుకుని లేదో ఫోన్లతో వీడియోలు షూట్ చేస్తూ.. కంటెంట్ క్రియేషన్ లో కనిపిస్తారు. ఏ ఇంట్లో చూసినా ఓ యూట్యూబ్ స్టూడియో ఉంటుంది. ఎడిటింగ్ రూమ్ ఉంటుంది. అదేమి పెద్ద ఊరు




కాదు.. చిన్న గ్రామం. పేరు తులసి. చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో ఉంటుంది. వారంతా సోషల్ మీడియాకు.. యూట్యూబ్ కు బానిసలు కాలేదు. ఉపాధిగా మార్చుకున్నారు. ప్రతి ఒక్క కుటుంబం యూట్యూబ్ తో భారీగా సంపాదిస్తూ ఆర్థికంగా స్థిరపడ్డారు. ఛత్తీస్ ఘడ్ అంటేనే వెనుకబడిన రాష్ట్రం. అలాంటి రాష్ట్రంలోని ఓ చిన్న గ్రామంలో యూట్యూబ్ విప్లవం రావడం అంటే చిన్న విషయం కాదు. కానీ ఇద్దరు కుర్రాళ్లు మొత్తం మార్చేశారు. తలసి గ్రామం నుంచి ఇద్దరు కుర్రాళ్లు బాగా చదువుకున్నారు. ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఛత్తీస్ ఘడ్ గురించి అందరికీ తెలిసేలా చేయడానికి ఓ యూట్యూబ్ చానల్ పెట్టారు. దాంట్లో కంటెంట్ ను తమ ఊళ్లోనే రూపొందించేవారు. అయితే ఆ వీడియోలు పాపులర్ అయ్యేవి. ఇదేదో బాగుందని ఇతర యువకులు కూడా యూట్యూబ్ పై దృష్టి పెట్టారు. కానీ అక్కడే క్రియేటివ్ గా ఆలోంచించారు. విభిన్న రంగాల్లో తమ కంటెంట్ ఉండాలని.. ఎవరికి వారు కొత్తగా ఆలోచించి యూట్యూబ్ చానళ్లు ప్రారంభించారు.మొదట యూట్యూబ్ చానళ్లు ప్రారంభించిన కుర్రాళ్లు.. తమకు మాత్రమే చానళ్లు ఉండాలని అనుకోలేదు. ఈ రంగంలో ఎంత మంది అయినా సంపాదించుకోవచ్చని అందర్నీ ప్రోత్సహించారు. కుర్రాళ్లందరికీ ట్రైనింగ్ ఇచ్చారు. ఒక్కొక్కరు తమ క్రియేటివిటీని చూపించి సక్సెస్ అవుతూంటే మహిళలు కూడా బయటకు వచ్చి.. వారు కూడా వీడియోలు చేయడం ప్రారంభించారు. మహిళల వీడియోలు కూడా పాపులర్ అయ్యేవి. దీంతో ఇప్పుడు అక్కడ ప్రతి ఇంట్లో యూట్యూబ్ నుంచి వచ్చే సిల్వర్, గోల్డెన్ మెమెంటోలు కనిపిస్తూ ఉంటాయి. ఈ చానల్స్ లోవీడియో లు తీసేవారెవరూ బయటకు పోరు. వీలైనంత వరకూ తమ గ్రామంలోనే కంటెంట్ క్రియేట్ చేస్తారు. ఈ విలేజ్ మంచి పురోగతి సాధిస్తూండటంతో ప్రభుత్వం కూడా ఓ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ను ఆ ఊళ్లో ఏర్పాటు చేసింది. కొత్తగా వచ్చే యువతరానికి శిక్షణ ఇస్తున్నారు. ఈ యూట్యూబ్ విప్లవం వల్ల ఉద్యోగాలు లేకుండా చెడుదారి పట్టే యువతకు ఇప్పుడు తీరిక లేకుండా క్రియేటివ్ గా ఉన్నారని.. చాలా వరకూ మెరుగుపడ్డారని సంతోషపడుతున్నారు. ఇప్పుడీ విలేజ్ దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది

# ట్రాఫిక్ జామ్‌లు, చొరబాటుదార్లపై కొరడా..

**న్యూఢిల్లీ:** దేశరాజధానిలో ట్రాఫిక్ జామ్‌లు, చొరబాటుదార్ల సమస్యపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆదేశించారు. ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితిపై శుక్రవారంనాడిక్కడ జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఆయన సమీక్షించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, హోం మంత్రి ఆశిష్ సూద్, సీనియర్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. కేంద్ర హోం శాఖ కార్యదర్శి, ఐబీ చీఫ్, ఎంహెచ్ఏ సీనియర్ అధికారులు సైతం పాల్గొన్నారు. దేశంలోకి బంగ్లాదేశ్, రోహింగ్యా చొరబాటుదారులకు సహకరించే నెట్‌వర్క్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని అమిత్‌షా ఆదేశించారు.




**సమావేశంలో కీలక నిర్ణయాలు**

ఢిల్లీలోని డబుల్ ఇంజన్ ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంచనాలకు అనుగుణంగా సత్వర అభివృద్ధి, సురక్షిత ఢిల్లీ దిశగా రెట్టించిన వేగంగా పనిచేయాలని అమిత్‌షా ఆదేశించారు. దేశంలో బంగ్లాదేశీ, రోహింగ్యా చొరబాటుల అక్రమ ప్రవేశానికి డాక్యుమెంట్లు సృష్టించి, ఇక్కడే ఉండేలా సహకరిస్తున్న నెట్‌వర్క్‌పై ఉక్కుపాదం మోపాలి. దేశభద్రతకు అక్రమ చొరబాటులు విఘాతం. దీనిపై కఠినంగా వ్యవహరించి, అక్రమ చొరబాటుదార్లను గుర్తించి, వారిని వెనక్కి పంపాలి. ఢిల్లీలోని అంతర్రాష్ట్ర ముఠాలను గుర్తించి కఠినంగా వ్యవహరించేందుకు ఢిల్లీ పోలీసులు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. నార్కోటిక్ కేసులను సీరియస్‌గా తీసుకుని నెట్‌వర్క్ మొత్తాన్ని ధ్వంసం చేయాలి. ఢిల్లీలో నిర్మాణాలకు సంబంధించిన అంశాల్లో ఢిల్లీ పోలీసుల అనుమతి అవసరం లేదు. 2020 ఢిల్లీ అలర్ల కేసులను సత్వర పరిష్కారానికి స్పెషల్ ప్రాసిక్యూటర్లను ఢిల్లీ ప్రభుత్వం నియమించుకోవచ్చు. అదనపు పోస్టుల భర్తీ ప్రక్రియను ఢిల్లీ పోలీసులు సత్వరం ప్రారంభించవచ్చు. డీసీపీ స్థాయి అధికారులు పోలీసులు స్టేషన్లకు వెళ్లి, పబ్లిక్ హియరింగ్ క్యాంపులు నిర్వహించడం ద్వారా ప్రజాసమస్యలు పరిష్కరించాలి. మహిళలు, పిల్లల భద్రత కోసం జేజే క్లస్టర్లలో కొత్త సెక్యూరిటీ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి. ఢిల్లీ పోలీసులు నిత్యం ట్రాఫిక్ జామ్‌లతో ఉన్న ప్రాంతాలను గుర్తించాలి. ఢిల్లీ పోలీస్ కమిషనర్, చీఫ్ సెక్రటరీ కలిసి సమస్యకు సత్వర పరిష్కారం కనుగొనాలి. ప్రజలకు ట్రాఫిక్ జామ్‌ల నుంచి ఉపశమనం కలిగించాలి. నీళ్లు ఎక్కడైతే నిలిచిపోతున్నాయో గుర్తించేందుకు "మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్"ను ఢిల్లీ ప్రభుత్వం సిద్ధం చేయాలి.

# బెదిరిస్తే బెదరడానికి ఎవరూ లేరు

-మొదటిపేజీ తరువాయి

పునాదులు వేస్తామన్నారు. పేద వారికి కాంగ్రెస్ పార్టీ అందుబాటులో ఉండేలా చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఈ సమావేశంలో చర్చించామని చెప్పారు. కార్యకర్త మనసు ఎరిగిన నాయకురాలు మీనాక్షీ నటరాజన్ అని ఆయన తెలిపారు.
కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతున్న విధానం చూస్తే తనకు నవ్వొస్తుందన్నారు. తాము అడుగుతోంది ప్రధాని మోదీ ఆస్తి కాదన్నారు. తాము కట్టిన పన్నుల నుంచి తమకు నిధులు ఇవ్వమని మాత్రమే అడుగుతున్నామన్నారు. బిహార్, ఉత్తరప్రదేశ్‌కు ఇస్తున్న ప్రాధాన్యత తెలంగాణకి ఇవ్వరా? అని మోదీ ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా సూటిగా ప్రశ్నించారు.
మూసీకి నిధుల ఇవ్వమంటే ఎందుకంత అసహనమంటూ బీజేపీ నేతల వైఖరిపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మెట్రో ప్రాజెక్ట్‌కు నిధులు ఇవ్వమంటే ఇవ్వడం లేదన్నారు. మెట్రో, రీజనల్ రింగ్ రోడ్డును కేంద్ర క్యాబినెట్ ఎజెండాలో ఎందుకు పెట్టడం లేదంటూ బీజేపీ అగ్రనేతలను ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. కేంద్రం ప్రత్యేకంగా తెచ్చిన ప్రాజెక్టు ఒక్కటైనా తెలంగాణలో ఉందా? అని ప్రశ్నించారు. దమ్ముంటే ఏపీలో మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేయండంటూ



కేంద్రంలోని బీజేపీ అగ్రనేతలకు సీఎం రేవంత్ సవాల్ విసిరారు. అలాగే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు .. బీసీ కేటగిరిలో ఉన్నాయని గుర్తు చేశారు. ఎన్నికల కోసం మంద కృష్ణను బీజేపీ కౌగిలించుకుందన్నారు. అధికారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ ఎందుకు చేయడం లేదంటూ బీజేపీ నేతలను ఆయన బల్లగుద్దీ మరి ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డు పడడం వల్లే తెలంగాణకి అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.
కష్టపడే వారికి పదవులు తప్పకుండా వస్తాయని హామీ
రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసే వరకు విశ్రమించవద్దని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పదవులు రాని వారు నిరుత్సాహపడవద్దని, కష్టపడిన వారికి తప్పకుండా పదవులు వస్తాయని హామీ ఇచ్చారు. నాలుగైదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చినట్లు చెప్పారు.
పార్టీ కోసం నమ్మకంగా పనిచేసిన వారికి కూడా ఉన్నత పదవులు ఇచ్చినట్లు చెప్పారు. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రెండేళ్ల కాలానికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చామని, మార్చి 10వ తేదీ లోపు జిల్లాల వారీగా ఇంఛార్జ్ మంత్రులు నామినేటెడ్ పదవులకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను పట్టించుకోవద్దని ముఖ్యమంత్రి అన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్‌కు ఎక్కువ, తక్కువ అనే తారతమ్యాలు లేవని ఆయన వెల్లడించారు. అనుభవజ్ఞులైన ఇద్దరిని ఇప్పటికే రాజ్యసభకు నామినేట్ చేశామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు.

# శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాలంటూ విద్యార్థులకు పిలుపు

హైదరాబాద్, ఫిబ్రవరి 28: కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జాతీయ సైన్స్‌డే సందర్భంగా తాను కొన్నాళ్లు సైన్స్ అధ్యాపకుడిగా పనిచేసినట్టు చెప్పుకొచ్చారు. మానవ పరిణామాన్ని, సైన్స్ అభివృద్ధిని విద్యార్థులు అధ్యయనం చేయాలని కోరారు. మరోవైపు.. దేశ రక్షణ బాధ్యత యువతీయువకులపైన ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాలని యువతకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపు నిచ్చారు. గ్లోబల్ లీడర్ షిప్‌లో యువతదే కీలక పాత్ర అని ఆయన స్పష్టం చేశారు. నేషనల్ సైన్స్ డే సందర్భంగా హైదరాబాద్‌లోని విజ్ఞాన్ వైభవ్-2025ను సీఎం రేవంత్ రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. అనంతరం కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. సైన్స్ అండ్ టెక్నాలజీలో వచ్చే మార్పుల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. సర్ సీవీరామన్.. ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నారు. నోబెల్ గ్రహీత రామన్ గౌరవార్థం ఫిబ్రవరి 28ని జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నాం. నేను కూడా సైన్స్ విద్యార్థినే.. కొన్నాళ్లు సైన్స్ అధ్యాపకుడిగా పనిచేశాను. ఇంతటి విద్యార్థి సందోహాన్ని ఉద్దేశించి ప్రసంగించడం సంతోషంగా ఉంది. మానవ పరిణామాన్ని, సైన్స్ అభివృద్ధిపై విద్యార్థులు అధ్యయనం చేయాలి. రక్షణ రంగంలో కూడా అనేక మార్పులు. మన జీవితంలో సైన్స్ కీలక పాత్ర పోషిస్తుంది అని చెప్పుకొచ్చారు.
రక్షణ శాఖ చారిత్రాత్మక విజయాల్లో కేంద్రం విశేష పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అయితే గత కొద్ది సంవత్సరాలుగా ఈ శాఖకు తాను మంత్రిగా ఉండడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మానవుని మేధ సంపత్తు చాలా గొప్పదని చెప్పారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రక్షణ శాఖలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో దేశం కొత్త ఒరవడిని సృష్టిస్తోందని పేర్కొన్నారు. దేశంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా ఆర్థిక వ్యవస్థ



బలోపేతమవుతోందన్నారు. అన్ని రంగాల్లో భారత్ అగ్రగామిగా మారుతోందని చెప్పారు.
యూపీఐ లావాదేవీలలో భారత్ నేడు అగ్రగామిగా ఉందన్నారు. గతేడాది అంటే.. 2024లో భారత్‌లో మాత్రమే రూ. 171 బిలియన్ల లావాదేవీలు జరిగాయని వివరించారు. ఈ మొత్తం లావాదేవీల విలువ రూ. 2.45 లక్షల కోట్ల రూపాయిలని ఆయన సోదాహరణగా వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్‌లో మనం ముందంజ వేయాల్సి ఉందని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభిప్రాయపడ్డారు. హార్డ్‌వేర్ నుంచి సాఫ్ట్‌వేర్‌కు యుద్ధం పెరుగుతున్నదన్నారు. ఈ దృక్కోణం నుంచి కూడా.. సైన్స్ అండ్ టెక్నాలజీలో ముందుకు సాగడం ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా రాజకీయాల్లో ప్రవేశించే ముందు సైన్స్ విద్యార్థిగానే కాకు.. సైన్స్ ప్రొఫెసర్‌గా పని చేసినట్లు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. అంతకు ముందు గచ్చిబౌలి స్టేడియంలో అబ్దుల్ కలాం, సీవీ రామన్ విగ్రహాలకు పూలమాలలు వేసిన కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తోపాటు సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. విజ్ఞాన్ వైభవ్-2025లో భాగంగా డీఆర్డీడీవో ఆధ్వర్యంలో యుద్ధాల్లో వినియోగించే మిస్సైల్స్‌ను గచ్చిబౌలి స్టేడియంలో నేటి నుంచి అంటే.. శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు ప్రదర్శించనున్నారు. వీటిని విద్యార్థులతో పాటు సామాన్యులు సైతం వీక్షించే అవకాశాన్ని అధికారులు కల్పించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణ బాధ్యత యువతీయువకులపైన ఉంది. దేశ రక్షణలో హైదరాబాద్ దశాబ్దాలుగా కీలక పాత్ర పోషిస్తోంది. బీడీఎల్, హెచ్ఏఎల్, మిధాని వంటి కీలక సంస్థలు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్నాయి. ఈ సైన్స్ ప్రదర్శన ద్వారా విద్యార్థులకు దేశ రక్షణ పట్ల అవగాహన కలుగుతుంది. ప్రస్తుతం యువత ఐటీ ఉద్యోగాలవైపే మొగ్గు చూపుతోంది. సంప్రదాయ ఇంజినీరింగ్ విద్యపై కూడా విద్యార్థులకు అవగాహన పెంచాలి అంటూ కామెంట్స్ చేశారు.

## హాట్ హాట్ సీజన్ లో అందాల పోటీలు

హైదరాబాద్ : మిస్ వరల్డ్ పోటీలు అంటే ప్రపంచంలోనే ఓ అరుదైన , అద్వితీయమైన వేడుక. వివిధ దేశాల నుంచి సుందరీమణులు పాల్గొనే ఈ వేడుకలకు ఈసారి తెలంగాణలోని హైదరాబాద్ వేదిక కానుంది. ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసే ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యమివ్వడం అనే మాట వింటుంటేనే హైదరాబాద్ జోష్ పెంచుతుంది. ఒక్కసారి ప్రపంచం దేశాలన్ని హైదాబాద్ వైపు చూపుతిప్పుకునే ఆ రోజు అతి చేరువలోనే ఉంది. ఈ ఏడాది ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్‌లో చెయ్యాలని నిర్వాహకులు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. దీంతో 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. చారిత్రక, వారసత్వ సంపదను ప్రపంచానికి చాటడానికి తెలంగాణకు ఇదొక గొప్ప అవకాశం కానుంది. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటేందుకు అరుదైన ఘట్టం కానుంది. ఈ ఏడాది అందాల పోటీలకు అనువైన ప్రదేశంగా తెలంగాణను ఎంచుకోవడం, అందులోనూ హైదరాబాద్ వంటి మహానగరం ఈ వేడుకులకు సిద్దమవ్వడం ఈ ప్రభుత్వంలో జరిగే ఓ అద్వితీయం వేడుకగా చెప్పవచ్చు. ఈ ఏడాది మేనెలలో నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతోపాటు గ్రాండ్ ఫినాలేను సైతం హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కి పైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఎ పర్పస్ అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ మిస్ వరల్డ్ అందాల పోటీల్లో పాల్గొనే దేశ విదేశాల ప్రతినిధులకు తెలంగాణ స్వాగతం పలకబోతుంది. మే 7 నుంచి ఈ అందాల పోటీలు ప్రారంభం కానున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే ఉంటుంది. ప్రస్తుత మిస్ వరల్డ్ తర్వాత అందాల సుందరి కిరీటాన్ని ఎవరు ధరిస్తారో గ్రాండ్ ఫినాలే రోజు తేలనుంది. గతంలో న్యూఢిల్లీ, ముంబైలో ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించారు. 71వ ఎడిషన్ ముంబైలోనే జరిగింది. ప్రపంచంలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలున్న హైదరాబాద్ ఇప్పటికే పలు అంతర్జాతీయ వేడుకలకు వేదికైంది. ఐటీ, ఫార్మాసూటికల్, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో దూసుకెళ్తున్న తెలంగాణకు ఈ అవకాశం దక్కడం నిజంగా గర్వించదగ్గ విషయమే. తెలంగాణను పర్యాటకంగా ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం చేసినట్లు సమాచారం. తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో టూరిజం శాఖ దేశ విదేశీ పర్యాటకులను ఇప్పటికే ఆహ్వానాలు పంపుతోంది. గొప్ప చేనేత వారసత్వం, అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు, అరుదైన వంటకాలు, విభిన్నమైన కళా వారతస్వమున్న తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను స్వాగతిస్తున్నామని.. మిస్ వరల్డ్ లిమిటెడ్ ఛైర్మెన్, సీఈఓ జూలియా మోర్లీ, తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ తాజాగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేసారు. మిస్ ఇండియా పోటీలు అంటేనే సుందరీమణుల అలరిస్తారు. అందులోనూ మిస్ వరల్డ్ పోటీలు అంటే ఇంక మాటల్లో చెప్పక్కర్లేదు. ఎంత ఆహ్లదంగా ఉంటుంతో, అంతే స్థాయిలో వివిధ దేశాల యువతుల మధ్య గట్టిపోటీ కూడా సర్వసాధారణం. ఈ పోటీల వేదికగా హైదరాబాద్ బ్రాండ్ వాల్యూని మరింత పెంచడంతోపాటు, ప్రపందేశాల ప్రతినిధులను ఆకట్టుకునేందుకు పక్కా ప్రణాళికలు సిద్దం చేసింది తెలంగాణ ప్రభుత్వం.

## నెలకు 4 వేల కోట్ల పెంచేది ఎలా....

హైదరాబాద్ : తెలంగాణ ఆర్థిక కష్టాలను క్లియర్ కట్‌గా బయటపెట్టారు సీఎం రేవంత్. నెలవారీ రాష్ట్రంలో వస్తున్న ఆదాయం ఎంత, దేనికి ఎంత ఖర్చవుతుంది?.. అభివృద్ధి, సంక్షేమానికి నిధులపై మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడారు. తెలంగాణలో ప్రస్తుతం నెలకు 18వేల 500కోట్ల ఆదాయం వస్తుందన్నారు. అయితే.. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కట్టడం, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలకే ప్రతి నెలా 13వేల కోట్లు ఖర్చవుతుందన్నారు సీఎం. మిగతా ఐదు వేల కోట్లతోనే సంక్షేమం, అభివృద్ధి చేయాలని చెప్పారు. రోజు రోజుకు పెరుగుతున్న ఖర్చులు.. హామీల అమలుకు మరో 4వేల కోట్లు ఉంటే బిందాస్‌గా పనిచేసుకోవచ్చన్నారు సీఎం రేవంత్. తెలంగాణలో మరో 4వేల కోట్ల ఆదాయం పెంచేందుకే తాము కసరత్తు చేస్తున్నామంటున్నారు సీఎం రేవంత్. జీఎస్టీ వసూళ్లు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ వసూళ్లు మొన్నటి వరకు కాస్త నెమ్మదించినా.. ఈ ఏడాది నుంచి వాటిపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టడంతో వసూళ్లు పెరిగాయి. అలాగే ప్రాపర్టీ ట్యాక్స్‌లు, ఇసుక అక్రమ రవాణా కట్టడి, ఎల్ఆర్ఎస్‌ల లాంటి వాటిపైనా దృష్టి పెట్టడంతో ఆదాయం పెరిగే అవకాశం ఉంది. ఇటీవల బీర్లపై ధరలు పెంచడంతో.. ఎక్సైజ్‌శాఖ నుంచి ఆదాయం పెరుగుతోంది. వీటికి తోడు కేంద్రం నుంచి రావాల్సిన బకాయిలు, ఆర్థిక సాయం, అభివృద్ధి పనులకు నిధులను సాధించడంపై కూడా సీఎం పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. ఇందులో భాగంగానే ప్రధాని మోదీని మరోసారి కలిశారు సీఎం రేవంత్. రాష్ట్రంలో సమస్యలు వివరించి, అభివృద్ధికి సహకరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరుగ్యారంటీలు అమలుతో పాటు.. అభివృద్ధి, సంక్షేమానికి ఎటువంటి లోటు రాకుండా ఉండాలంటే.. నెలకు దాదాపు 10వేల కోట్లు అవసరమని సీఎం భావిస్తున్నారు. ఇందుకు.. వివిధ రూపాల్లో ఆదాయం పెంచుకోవడం తప్ప.. ప్రభుత్వానికి మరో ఆప్షన్ లేదు. అందుకే ఖజానాపై ఫోకస్ పెట్టి.. నిధుల వేటలో ఉంది తెలంగాణ సర్కార్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రత్యేక ఆర్థిక విధానాలతో భారీగా విదేశీ పెట్టుబడుల్ని ఆకర్షిస్తోంది. ఈ కారణంగానే.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్డీపీ రూ.16.5 లక్షల కోట్లు నమోదు అవుతుందని అంచనా వేస్తున్నారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం విషాదాంతం!

-మొదటిపేజీ తరువాయి

(జీపీఆర్)' టెస్టులను ప్రభుత్వం చేపట్టింది. ఇందుకోసం జీపీఆర్ పరికరాన్ని గురువారం సొరంగం లోపలికి పంపింది. పైకప్పు కూలిపడ్డ చోట మట్టి, శిథిలాల కింద ఏముందనేది పరిశీలించారు. ఈ క్రమంలోనే మృతదేహాలను గుర్తించినట్లు తెలుస్తోంది. దాదాపు మూడు మీటర్ల లోతు మట్టిలో మృతదేహాలను ఉన్నట్లు గుర్తించారు.

**జీపీఆర్ టెక్నాలజీ ద్వారా మృతదేహాల గుర్తింపు**

టన్నెల్ ప్రమాద స్థలంలో రక్షణ చర్యలను వేగవంతం చేసే ప్రక్రియలో భాగంగా నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్(ఎన్జీఆర్ఐ) ఆపరేషన్ ఆరంభించింది. దీనిలో భాగంగా భూమిలో కూరుకుపోయి ఉంటే వారి స్థితిని తెలుసుకునేందుకు ఆధునాతన టెక్నాలజీ జీరో గ్రావిటీ పెనట్రేటింగ్ రాడార్(జీపీఆర్) టెక్నాలజీ ద్వారా వారిని గుర్తించేందుకు ప్రయత్నాలు చేసింది. ఈ మిషన్ ఆధారంగా ఎన్జీఆర్ఐ బృందం టన్నెల్ ను పూర్తిగా స్కాన్ చేసి మృతదేహాలను గుర్తించింది. ఇందులో ఐదు అనుమానాస్పద ప్రదేశాలను గుర్తించడంతో పాటు శరీర నిఘా కోసం మార్కింగ్ కూడా ఏర్పాటు చేశారు. అయితే ఐదు మృతదేహాలు మాత్రం మూడు మీటర్ల లోతులో కూరుకుపోయినట్లు తెలిసింది. మిగతా మూడు మృతదేహాలు ఎంత లోతులో ఉన్నది కనిపెట్టే పనిలో నిమగ్నమయ్యారు రక్షణ బృందాలు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ 14వ కిలో మీటర్ పాయింట్ వద్ద ఈ నెల 22న ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో ప్రమాదం చోటు చేసుకుంది. ఒక్కసారిగా భారీగా నీళ్లు, మట్టి, రాళ్లు వచ్చి టన్నెల్ బోర్ మిషన్ పై పడటంతో పైకప్పు కూలింది. దాంతో టీబీఎం ముందు భాగంలో పనులు చేస్తున్న ఆరుగురు కార్మికులు, ఇద్దరు ఇంజనీర్లు చిక్కుకుపోయారు. దాంతో సహాయక చర్యలు ప్రారంభించారు. వారం నుంచి సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ, ఈరోజు వారు మట్టిలో కూరుకుపోయి విగతజీవులయ్యారు.

## కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చే వారికి అండగా ఉంటాం

-మొదటిపేజీ తరువాయి

అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇండస్ట్రియల్ పార్కులో ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు 10 శాతం ప్రత్యేకంగా కేటాయిస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.
చేవెళ్లలో దళితులకు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూనే, సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించామని అన్నారు. తాము అధికారంలోకి రాగానే పారిశ్రామికవేత్తలకు చెల్లించాల్సిన బకాయిలపై దృష్టి సారించామని తెలిపారు. ఎక్కువ మంది కార్మికులకు ఉపాధిని అందించే ఎంఎస్ఎంఈ ప్రత్యేక పాలసీని తీసుకువచ్చినట్లు చెప్పారు. రుణాలు పొందడంలో ఔత్సాహిక ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం కలిగేలా ప్రత్యేక బృందాన్ని నియమించి, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## హాట్ హాట్ సీజన్‌లో అందాల పోటీలు

హైదరాబాద్ : మిస్ వరల్డ్ పోటీలు అంటే ప్రపంచంలోనే ఓ అరుదైన , అద్వితీయమైన వేడుక. వివిధ దేశాల నుంచి సుందరీమణులు పాల్గొనే ఈ వేడుకలకు ఈసారి తెలంగాణలోని హైదరాబాద్ వేదిక కానుంది. ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసే ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యమివ్వడం అనే మాట వింటుంటేనే హైదరాబాద్ జోష్ పెంచుతుంది. ఒక్కసారి ప్రపంచం దేశాలన్ని హైదాబాద్ వైపు చూపుతిప్పుకునే ఆ రోజు అతి చేరువలోనే ఉంది. ఈ ఏడాది ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్‌లో చెయ్యాలని నిర్వాహకులు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. దీంతో 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. చారిత్రక, వారసత్వ సంపదను ప్రపంచానికి చాటడానికి తెలంగాణకు ఇదొక గొప్ప అవకాశం కానుంది. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటేందుకు అరుదైన ఘట్టం కానుంది. ఈ ఏడాది అందాల పోటీలకు అనువైన ప్రదేశంగా తెలంగాణను ఎంచుకోవడం, అందులోనూ హైదరాబాద్ వంటి మహానగరం ఈ వేడుకులకు సిద్దమవ్వడం ఈ ప్రభుత్వంలో జరిగే ఓ అద్వితీయం వేడుకగా చెప్పవచ్చు. ఈ ఏడాది మేనెలలో నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతోపాటు గ్రాండ్ ఫినాలేను సైతం హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కి పైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఎ పర్పస్ అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ మిస్ వరల్డ్ అందాల పోటీల్లో పాల్గొనే దేశ విదేశాల ప్రతినిధులకు తెలంగాణ స్వాగతం పలకబోతుంది. మే 7 నుంచి ఈ అందాల పోటీలు ప్రారంభం కానున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే ఉంటుంది. ప్రస్తుత మిస్ వరల్డ్ తర్వాత అందాల సుందరి కిరీటాన్ని ఎవరు ధరిస్తారో గ్రాండ్ ఫినాలే రోజు తేలనుంది. గతంలో న్యూఢిల్లీ, ముంబైలో ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించారు. 71వ ఎడిషన్ ముంబైలోనే జరిగింది. ప్రపంచంలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలున్న హైదరాబాద్ ఇప్పటికే పలు అంతర్జాతీయ వేడుకలకు వేదికైంది. ఐటీ, ఫార్మాసూటికల్, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో దూసుకెళ్తున్న తెలంగాణకు ఈ అవకాశం దక్కడం నిజంగా గర్వించదగ్గ విషయమే. తెలంగాణను పర్యాటకంగా ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం చేసినట్లు సమాచారం. తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో టూరిజం శాఖ దేశ విదేశీ పర్యాటకులను ఇప్పటికే ఆహ్వానాలు పంపుతోంది. గొప్ప చేనేత వారసత్వం, అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు, అరుదైన వంటకాలు, విభిన్నమైన కళా వారతస్వమున్న తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను స్వాగతిస్తున్నామని.. మిస్ వరల్డ్ లిమిటెడ్ ఛైర్మెన్, సీఈఓ జూలియా మోర్లీ, తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ తాజాగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేసారు. మిస్ ఇండియా పోటీలు అంటేనే సుందరీమణుల అలరిస్తారు. అందులోనూ మిస్ వరల్డ్ పోటీలు అంటే ఇంక మాటల్లో చెప్పక్కర్లేదు. ఎంత ఆహ్లదంగా ఉంటుంతో, అంతే స్థాయిలో వివిధ దేశాల యువతుల మధ్య గట్టిపోటీ కూడా సర్వసాధారణం. ఈ పోటీల వేదికగా హైదరాబాద్ బ్రాండ్ వాల్యూని మరింత పెంచడంతోపాటు, ప్రపందేశాల ప్రతినిధులను ఆకట్టుకునేందుకు పక్కా ప్రణాళికలు సిద్దం చేసింది తెలంగాణ ప్రభుత్వం.

## నెలకు 4 వేల కోట్ల పెంచేది ఎలా....

హైదరాబాద్ : తెలంగాణ ఆర్థిక కష్టాలను క్లియర్ కట్‌గా బయటపెట్టారు సీఎం రేవంత్. నెలవారీ రాష్ట్రంలో వస్తున్న ఆదాయం ఎంత, దేనికి ఎంత ఖర్చవుతుంది?.. అభివృద్ధి, సంక్షేమానికి నిధులపై మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడారు. తెలంగాణలో ప్రస్తుతం నెలకు 18వేల 500కోట్ల ఆదాయం వస్తుందన్నారు. అయితే.. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కట్టడం, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలకే ప్రతి నెలా 13వేల కోట్లు ఖర్చవుతుందన్నారు సీఎం. మిగతా ఐదు వేల కోట్లతోనే సంక్షేమం, అభివృద్ధి చేయాలని చెప్పారు. రోజు రోజుకు పెరుగుతున్న ఖర్చులు.. హామీల అమలుకు మరో 4వేల కోట్లు ఉంటే బిందాస్‌గా పనిచేసుకోవచ్చన్నారు సీఎం రేవంత్. తెలంగాణలో మరో 4వేల కోట్ల ఆదాయం పెంచేందుకే తాము కసరత్తు చేస్తున్నామంటున్నారు సీఎం రేవంత్. జీఎస్టీ వసూళ్లు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ వసూళ్లు మొన్నటి వరకు కాస్త నెమ్మదించినా.. ఈ ఏడాది నుంచి వాటిపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టడంతో వసూళ్లు పెరిగాయి. అలాగే ప్రాపర్టీ ట్యాక్స్‌లు, ఇసుక అక్రమ రవాణా కట్టడి, ఎల్ఆర్ఎస్‌ల లాంటి వాటిపైనా దృష్టి పెట్టడంతో ఆదాయం పెరిగే అవకాశం ఉంది. ఇటీవల బీర్లపై ధరలు పెంచడంతో.. ఎక్సైజ్‌శాఖ నుంచి ఆదాయం పెరుగుతోంది. వీటికి తోడు కేంద్రం నుంచి రావాల్సిన బకాయిలు, ఆర్థిక సాయం, అభివృద్ధి పనులకు నిధులను సాధించడంపై కూడా సీఎం పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. ఇందులో భాగంగానే ప్రధాని మోదీని మరోసారి కలిశారు సీఎం రేవంత్. రాష్ట్రంలో సమస్యలు వివరించి, అభివృద్ధికి సహకరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరుగ్యారంటీలు అమలుతో పాటు.. అభివృద్ధి, సంక్షేమానికి ఎటువంటి లోటు రాకుండా ఉండాలంటే.. నెలకు దాదాపు 10వేల కోట్లు అవసరమని సీఎం భావిస్తున్నారు. ఇందుకు.. వివిధ రూపాల్లో ఆదాయం పెంచుకోవడం తప్ప.. ప్రభుత్వానికి మరో ఆప్షన్ లేదు. అందుకే ఖజానాపై ఫోకస్ పెట్టి.. నిధుల వేటలో ఉంది తెలంగాణ సర్కార్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రత్యేక ఆర్థిక విధానాలతో భారీగా విదేశీ పెట్టుబడుల్ని ఆకర్షిస్తోంది. ఈ కారణంగానే.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్డీపీ రూ.16.5 లక్షల కోట్లు నమోదు అవుతుందని అంచనా వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రపంచ స్థాయి నగరంగా ఉన్న హైదరాబాద్ వాటానే అధికం. ఇక్కడి నుంచి తయారవుతున్న ఐటీ ఉత్పత్తులు,

## సంపాదకీయం

# ధరాభారం.. మద్దతు దూరం

దేశానికి రైతే వెన్నెముక అంటూనే, ఆ వెన్నెముకను విరిచే విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి. అధికార మార్పిడి జరిగిన నాటి నుండి నేటి వరకు రైతాంగ ప్రయోజనాలు కాపాడే వ్యవసాయ విధానాలను పాలక పార్టీలు, ప్రభుత్వాలు అమలు జరపకపోగా హరిస్తున్నాయి. పండించే పంటలకు న్యాయమైన ధర లభించకపోతే రైతుకు నష్టదాయకంగా మారి సేద్యమే సంక్షోభంలో పడుతున్నది. నేడు భారత రైతాంగం ఈ సమస్యనే ఎదుర్కొంటున్నారు. నెహ్రూ పాలనలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసే విధానాలు అమలు చేయని ఫలితంగా దేశంలో తీవ్ర ఆహార సంక్షోభం ఏర్పడింది. అవమానకరమైన పిఎల్ 480 ఒప్పందం ద్వారా అమెరికా నుండి పెద్దఎత్తున గోధుమలు దిగుమతి చేసుకున్నాం.ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచే విధంగా రైతాంగానికి మేలు రకమైన విత్తనాలు, పంటకు కావాల్సిన పెట్టుబడి, నాణ్యమైన ఎరువులు, మంచి ధర లభించే మార్కెట్ సౌకర్యం కల్పించి ఉంటే ఆహార సంక్షోభం వచ్చేది కాదు. మద్దతు ధరల నేపథ్యం భారత వ్యవసాయరంగాన్ని తనకు అనుకూలంగా మార్చుకోవటానికి అనుగుణమైన విధానాలను అమెరికా అమలు జరిపింది. మొదట ముక్కిపోయిన గోధుమలను భారత దేశానికి ఎగుమతి చేసి సొమ్ము చేసుకుంది. తమ దేశ ఎరువుల రంగానికి భారత దేశాన్ని పెద్ద మార్కెట్‌గా మార్చే వ్యూహాత్మక విధానాలకు సిద్ధమైంది. అందుకు ఫోర్డు ఫౌండేషన్‌ను ఉపయోగించింది. 1959లో భారత దేశానికి వచ్చిన ఈ ఫౌండేషన్ నాట్లు వేయటానికి ముందే పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని భారత ప్రభుత్వానికి సూచించింది. దానికి అనుగుణంగానే వ్యవసాయ ధరల కమిషన్ ఏర్పాటు కోసం 1964లో ఎల్‌కె ఝా అధ్యక్షతన కమిషన్ ఏర్పాటు చేసింది. దాని సిఫార్సుల ఆధారంగా 1965లో వ్యవసాయ ధరల కమిషన్ (ఎపిసి) ఏర్పడింది.ఇది ప్రతి సంవత్సరం మద్దతు ధర, సేకరణ గురించి ప్రకటిస్తుంది. ఎసిపిని 1985లో వ్యవసాయ వ్యయ, ధరల కమిషన్‌గా కేంద్ర ప్రభుత్వం మార్చింది. ముందుగానే మద్దతు ధర ప్రకటించమని ఫోర్డు ఫౌండేషన్ చెబితే, పంటల దిగుబడి పెంచటానికి సస్యవిప్లవం ప్రకటించమని ప్రపంచబ్యాంకు భారత ప్రభుత్వానికి చెప్పింది. సస్యవిప్లవం పేరుతో అమెరికా కంపెనీల ఎరువుల, పురుగు మందుల వ్యాపారానికి భారత దేశాన్ని ముఖ్య కేంద్రం గా మార్చటమే ప్రపంచ బ్యాంకు ఎత్తుగడ. ప్రపంచ బ్యాంకు సూచనలకు అనుగుణంగా 1966లో దేశంలో సస్యవిప్లవాన్ని ప్రభుత్వం ప్రకటించింది. అమెరికా నుంచి హైబ్రీడ్ విత్తనాలు, రసాయన ఎరువులు, పురుగు మందులు దేశంలోకి దిగుమతి అయ్యాయి. సస్యవిప్లవ ఫలితంగా రైతాంగానికి పంట ఖర్చులు పెరిగాయి. అందుకు తగ్గ ఆదాయం మాత్రం రైతాంగానికి లభించలేదు. ఇలాంటి పరిస్థితుల్లో పంటలకు మద్దతు ధర అంశం ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా జరుగుతున్న చర్చ లో విధాన నిర్ణేతలు, పరిశోధకులు, ఆలోచనాపరులు ప్రభుత్వ పెట్టుబడులు లేదా ఇన్‌పుట్ సబ్సిడీల ద్వారా ఉత్పత్తి వ్యయానికి మద్దతు మార్గాలను సూచించారు. 1964లో ఎల్‌కె ఝా కమిషన్ సిఫార్సుల మేరకు రైతాంగానికి మద్దతు ఇచ్చే విధానాన్ని ప్రభుత్వం స్వీకరించింది. ప్రభుత్వం ప్రకటించే మద్దతు ధర విధానం ఒక నిర్దిష్ట పంట ఉత్పత్తి వ్యయాన్ని అంచనా వేయటానికి అనుసరించే విధానాలను వ్యవసాయ ఖర్చుల ధరల కమిషన్ (సిఎసిపి) ప్రచురించిన వార్షిక ధరల విధాన నివేదిక లో పేర్కొన్నారు. ఈ నివేదిక ప్రకారం సిఎసిపి భారత దేశంలో ప్రధాన పంటల సాగు ఖర్చును అధ్యయనం చేయటానికి 'సమగ్ర పథకాన్ని' 1971 నుండి అమలు చేసింది. ఈ పథకం ద్వారా మూడు సంవత్సరాల ఖర్చులను కలిపి పంటల ఉత్పత్తి ఖర్చును వ్యవసాయ ధరల కమిషన్ నిర్ణయిస్తుంది. ఈ విధానం రైతాంగ ప్రయోజనాలను దెబ్బ తీస్తుంది. రెండు సంవత్సరాల పంట ఖర్చులు తక్కువా ఉంటే, ఆ ఖర్చును మూడవ సంవత్సరం పంట ఖర్చులతో కలిపి నిర్ణయించటం వలన పంట ఖర్చు తక్కువగా నమోదు అవుతుంది. దాన్ని ఆధారం చేసుకుని కేంద్ర ప్రభుత్వం ప్రకటించే మద్దతు ధర తక్కువ ప్రకటిస్తుంది.అంతేకాకుండా పంటల ఉత్పత్తి ఖర్చును రాష్ట్రాల వారీగా సేకరించి దానిని దేశ సగటుగా నిర్ణయించటం జరుగుతున్నది. ఒక పంటకు సాగు ఖర్చులో రాష్ట్రాల మధ్య వ్యత్యాసం ఉంది. దీనివల్ల ఎక్కువ ఖర్చు ఉన్న రాష్ట్రాలకు నష్టం జరుగుతున్నది. ప్రతి సంవత్సరం రాష్ట్రాల వారీగా పంట ఖర్చును లెక్కించి ఆయా రాష్ట్రాలకు విడిగా మద్దతు ధరను ప్రకటిస్తే రైతాంగానికి ప్రయోజనంగా ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం అలా చేయకపోవటం రైతాంగ వ్యతిరేక విధానాలకు నిదర్శనం. ఒక పంటకు ఉత్పత్తి వ్యయం అనేది పంట కోసం పెట్టిన ఖర్చు, భూమి అద్దె, కుటుంబ శ్రమ, అప్పులకు వడ్డీ, మూలధనంపై వడ్డీ తదితరాలు లెక్కించి నిర్ణయించాలి. అది సమగ్రంగా ఖర్చుగా ఉంటుంది. కేంద్ర ప్రభుత్వాలు, వ్యవసాయ వ్యయ ధరల కమిషన్ ఆ విధంగా పంట వ్యయాన్ని లెక్కించటం లేదు. బ్యాంకులు ఇచ్చే పంట రుణం ప్రామాణికంగా తీసుకుని పంటకు మద్దతు ధరను ప్రకటిస్తున్నాయి. ఫలితంగా రైతాంగానికి సేద్యం గిట్టుబాటుకాక అప్పుల్లో కూరుకు పోతున్నారు. వివిధ కమిషన్ల సూచనలు: ఎంఎస్ స్వామినాథన్ నేతృత్వంలోని జాతీయ రైతు కమిషన్ (ఎన్‌సిఎఫ్) కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) సగటు ఉత్పత్తి వ్యయంకంటే (పంట ఖర్చు, కౌలు ఖర్చు, కుటుంబ శ్రమ, అప్పులకు వడ్డీ మొదలైన ఖర్చులు) కనీసం 50% ఎక్కువగా ఉండాలని సిఫార్సు చేసింది. 1979 -80లో ఉత్పత్తి వ్యయం అంచనాలపై ప్రత్యేక నిపుణుల (యస్‌ఆర్ సేన్) కమిటీ, 1990లో ఏర్పాటు చేయబడిన పంటల ఉత్పత్తి వ్యయ పద్ధతి సమీక్ష కోసం నిపుణుల (సిహెచ్ హనుమంతరావు అధ్యక్షతన) కమిటీ, పంటల వ్యయం గురించి సిఎసిపి ఉపయోగించిన పద్ధతికి సంబంధించిన అనేక సమస్యలు లేవనెత్తాయి. సేన్, భాటియా (2004) కమిటీలు కూడా యాజమాన్యంలోని భూమి అద్దె విలువను కూడా ఉత్పత్తి వ్యయంలో లెక్కించబడుతుందని ఎత్తిచూపారు. భూయజమాని మూలధనంపై వడ్డీ ఖర్చు 10%గా అంచనా వేసింది. ఈ సిఫార్సులను ప్రభుత్వాలు, సిఎసిపి పరిగణనలోకి తీసుకోలేదు. 2014లో మోడీ నాయకత్వాన మొదటిసారి ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడినప్పుడు 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పింది. ఇంతవరకు ఆచరణలో అమలు జరగకపోగా నేడు దాని ఊసే ఎత్తటం లేదు. రైతుల ఆదాయం పెరగకపోవటం పైన, మద్దతు ధరల పైన మోడీ ప్రభుత్వంపై వివిధ రూపాల్లో వ్యతిరేకత పెరుగుతూ ఉండటంతో, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా పంట ఉత్పత్తి వ్యయంపై అదనంగా 50% పెంచి మద్దతు ధరను ప్రకటిస్తామని మోడీ ప్రభుత్వం ప్రకటించింది. ఇక్కడే మోడీ ప్రభుత్వ వంచన బయటపడింది. స్వామినాథన్ కమిషన్ చెప్పినట్లు అన్ని రకాల ఖర్చులను లెక్కించకుండా, ఒక్క పంట ఖర్చునే తీసుకుని దానిపై 50% పెంచి మద్దతు ధరను ప్రకటిస్తున్నది. 2024 -25 సంవత్సరానికి ఎకరా సేద్యపు పంట ఖర్చు 28 వేలుగా నిర్ధారించి, సగటు దిగుబడి 20 క్వింటాళ్లు నిర్ణయించి, క్వింటాల్ ఉత్పత్తి ఖర్చు రూ. 14 వందలు పేర్కొని దానిపై 50% పెంచి 2100 రూపాయలుగా ప్రకటించి దాన్ని 2300 రూపాయలకు పెచింది. పంట ఖర్చు, కౌలు ఖర్చు, కుటుంబ శ్రమ, అప్పుల వడ్డీలతో వాస్తవ వ్యయం రూ. 64 వేలు. క్వింటాల్ ఉత్పత్తి ఖర్చు రూ. 3200. దానిపై 50% కలిపితే 4,800 రూపాయలుగా మద్దతు ధర ప్రకటించాలి. దీన్ని గమనించినప్పుడు స్వామినాథన్ సిఫార్సులను మోడీ ప్రభుత్వం వక్రీకరించి విధానం తెలుస్తుంది. మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించటానికి నిరాకరిస్తున్నది. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని, మద్దతు ధర 50% పెంచుతానని మోసపుచ్చుతూ వచ్చిన మోడీ ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాల ద్వారా మద్దతు ధరలకే మంగళం పాడి పంటల సేకరణ నుంచి తప్పుకుంటే, ఆ చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగ ఉద్యమం ఉవ్వెత్తున సాగటంతో, చట్టాలను ఉపసంహరించుకోక తప్పలేదు. స్వతంత్ర పాలన ప్రారంభం నుండి నేటి వరకు పాలక ప్రభుత్వాలన్నీ రైతాంగ వ్యతిరేక విధానాలనే అనుసరించాయి. రైతాంగ ప్రయోజనాలను హరించి, బడా వ్యాపారుల ప్రయోజనాలకు అనుకూలంగా పంటల మద్దతు ప్రకటిస్తున్నాయి. గిట్టుబాటు గాని ధరల వల్ల అప్పుల ఊబిలో కూరుకుపోయారు. నాలుగు లక్షల మంది రైతులు అప్పులు తీర్చే మార్గం కనపడక బలవన్మరణాల పాలయ్యారు. రైతాంగం, రైతు, రైతు కూలీ సంఘాలు పంటలకు న్యాయబద్ధమైన మద్దతు ధరలు ప్రకటించి, వాటికి చట్టబద్ధత కల్పించి, ప్రభుత్వమే కొనుగోళ్లు చేయాలనే డిమాండ్‌తో ఉద్యమాలు చేస్తున్నాయి. ఆ ఉద్యమాలను ఉధృతం చేసి మోడీ ప్రభుత్వం దిగి వచ్చేలా చేయాలి. అప్పుడే న్యాయమైన మద్దతు ధర లభిస్తుంది.

# తెలుగు భాషకు ఖండవల్లి సేవలు



తెలుగునాట తెలుగు భాష నేర్చు కోవడానికి అవకాశాలు మృగ్యమైన కాలంలో మాతృభాషపై మమకారం తో విద్యార్థులకు తెలుగు భాష నేర్చుకునే అవకాశం కల్పించడానికి ఆచార్య ఖండవల్లి లక్ష్మీ రంజనం చేసిన కృషి అనన్య సామాన్యం. సానుకూల దృక్పథంతో, అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పరిపాలనా కాలంలో తెలుగు సాహి త్యానికి, చరిత్రకు ఖండవల్లి లక్ష్మీ రంజనం విశేష సేవలు అందించా రు. ఉస్మానియా విశ్వ విద్యాలయం లో ఆచార్యుడిగా పనిచేసిన ఆయన విద్యార్థుల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో తెలుగు భాషకు ప్రముఖ స్థానం లభించడం వెనుక ఆయన విశేష కృషి దాగి ఉంది. ఆంధ్రప్రదేశ్ లో ప్రథమంగా ప్రాచ్య కళాశాలను, తెలుగు మీడియం సాయం కళాశాలను, ఒక సంగీత పాఠశాలను నెలకొల్పి, వాటికి విశాలమైన భవనాలు కట్టించారు. తన ఇంటిలోనే వేద పాఠశాలను 1980లో స్థాపించి సర్వ వర్ణాల వారికి తానే వేదాన్ని స్వయంగా బోధించారు. ఆంధ్ర రచయితల సంఘానికి 1957లో అధ్యక్షులై అనేక గ్రంథాలను ముద్రించారు. ఇంగ్లీషు, తెలుగు భాషలలో శర వేగంగా రాసేవారు. మద్రాసు మెయి ల్, దక్కన్ క్రానికల్, భారతి, కృష్ణా, స్రవంతి మొదలైన పత్రికలలో అనేకమైన వ్యాసాలు ప్రకటించారు. ఖండవల్లి లక్ష్మీరంజనం ( మార్చి 1, 1908 - జూన్ 18, 1986) సుప్రసిద్ధ సాహిత్యవేత్త, పరిశోధకులు. ఆయన తూర్పు గోదావరి జిల్లా పెదపూడి గ్రామంలోని మాతా మహులైన కోరాడ నరసింహులు ఇంటిలో మార్చి 1, 1908 న జన్మిం చారు. సూర్యనారాయణ, సీతమ్మ తల్లిదండ్రులు. తండ్రి ఉద్యోగ రీత్యా వరంగల్లుకు రావడంతో ఆయన మాధ్యమిక, ఉన్నత పాఠశాల విద్యలు మట్టెవాడలో, హనుమ కొండ లోను పూర్తయ్యాయి. తరు వాత ఉన్నత విద్యకై హైదరాబాదు చేరుకుని 1924లో నిజాం కళాశాల లో బీఏ సంస్కృతం చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. 1928లో నిజాం కళాశాలలో తెలుగు, సంస్కృతం, ప్రాచీన భారత చరిత్రలలో బి.ఎ. పట్టా పొందారు. తరువాత సిటీ కళాశాలలో అధ్యా పకులుగా చేరి 1936లో తెలుగు, సంస్కృతాలలో ఎం.ఎ. పరీక్షలో మద్రాసు ప్రెసిడెన్సీలో సర్వ ప్రథము లుగా ఉత్తీర్ణులయ్యారు. ఖండవల్లి 1936 నుంచే సాహిత్యసేవ ప్రారం భించారు. 'తెలుగుదుక్కి' శీర్షికతో వ్యాసాలు ప్రచురించారు. త్రివేణి లాంటి ఆంగ్ల పత్రికల్లో ఆధునిక కవిత్వం గురించి అనేక వ్యాసాలు రాశారు.1936లో ఎంఏ (తెలుగు సంస్కృ తం)లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై ఉస్మానియా విశ్వ విద్యాలయంలో తెలుగు లెక్చరర్ గా చేరారు. రాయ ప్రోలు సుబ్బారావు పదవీ విరమణ చేశాక ఆచార్య (ప్రొఫెసర్) పీఠాన్ని అధిష్టించారు. ఖండవల్లికి విద్యార్థి దశ నుంచే ఆదిరాజు వీరభద్రరావు లాంటి పరిశోధకులతో, గోలకొండ పత్రికా సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి లాంటి ప్రజా సాహిత్య సేవకులతో, లోకనంది నారాయణ లాంటి సాహిత్య పోషకులతో పరిచయం ఏర్పడింది. ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో అధ్యాపకులుగా చేరి, తరువాత 1946లో ఆ శాఖకు అధ్యక్షులై, 1964లో పదవీ విరమణ చేశారు. ఆయన కృషి కారణంగా తెలంగాణలో 1956 నుంచి ప్రాచ్య భాషాధ్యయనంలో డిగ్రీ తరగతులు (బీఓఎల్) మొదల య్యాయి. 1957 నుంచి ఓరియం టల్ కళాశాలలు సాయంకాలం పూట పనిచేసేలా ప్రారంభ మయ్యాయి. ఇంగ్లీషు భాషా పరిచయం లేని పేదసాదా విద్యార్థు లు ఈ కళాశాలల్లో చదివి, ఎంఏ తెలుగు, సంస్కృతం పట్టాలు పొంది కళాశాలల ఉపన్యాసకులు కాగలిగారు. 1966లో తెలుగు మాధ్యమంలో సాయం డిగ్రీ కళాశాలను స్థాపించారు. 1960లో హైదరాబాదులో వేద పాఠశాలను ప్రారంభించి, తాను కూడా తరగ తులు తీసుకునేవారు. ఉస్మానియా లో ఆయన కాలంలో తెలుగు శాఖ బాగా అభివృద్ధి చెంది, తెలుగు ఎం.ఎ. చదివే విద్యార్థుల సంఖ్య పెరిగి, 1952 నుండి తెలుగులో పి.హెచ్.డి. పట్టాలకు పరిశోధన ప్రారంభమైంది. ఆయన రాసిన పుస్తకాల్లో ఆంధ్రుల చరిత్ర%-% సంస్కృతి, ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహము, తెనుగుదుక్కి, లక్ష్మీరంజనం వ్యాసావళి, ఆంధ్రదేశ చరిత్ర భూగోళ సర్వస్వము మూడు సంపుటాలు, కాసె సర్వప్ప రాసిన సిద్దేశ్వర చరిత్రము, శ్రీనాథుని హర విలాసము (పరిష్కరణ గ్రంథాలు) ప్రసిద్ధాలు. ఆయన ఆంధ్ర మహా భారతం పరిశోధన ప్రతిని ఎనిమిది సంపుటాలుగా తెలుగు శాఖ పక్షాన ప్రకటించారు. వివేకానంద ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో ఒక విద్యాసంస్థను ప్రారం భించి బాల బాలికలకు వేరువేరుగా ఉన్నత పాఠశాలలను నెలకొల్పారు. కొమర్రాజు లక్ష్మణరావు... విజ్ఞాన సర్వస్వం ముద్రించడంలో ఖండవ ల్లి విశిష్టమైన కృషిచేశారు. ఆయన 'ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహము' అనే చక్కని రచన చేశారు. సోదరు డు ఖండవల్లి బాలేందు శేఖరంతో కలసి తెలుగులోను, ఇంగ్లీషులోను రచించిన 'ఆంధ్రుల చరిత్ర - సంస్కృతి' అమూల్యమైన గ్రంథం. హైదరాబాద్ లోని శ్రీకృష్ణదేవరాయ గాంధ్ర భాషా నిలయం కార్యదర్శిగా రెండేళ్లపాటు పనిచేశారు. పుస్తకాల సేకరణ, చందాల కోసం తెలంగాణ అంతటా పర్యటించారు. వర్ధంతు లు, జయంతులు ఎన్నో జరిపారు. ఆంధ్ర సారస్వత పరిషత్ సభ్యులు గా పనిచేసి దాని విస్తరణకు విశేష కృషి చేశారు. 'నిజాం రాష్ట్ర గ్రంథాలయ సంఘం' కార్యదర్శిగా కూడా పనిచేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులుగా 1964లో విశ్రాంతి తీసుకున్నాక, మరో 22 సంవత్సరాలు సాహిత్య సేవ చేసి, 1986, జూన్ 18న హైదరాబాద్‌లో మరణించారు. ఆయన స్థాపించిన ఆంధ్ర ప్రాచ్య కళాశాల ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం ప్రభుత్వ ప్రాచ్య కళాశాలగా అభివృద్ధి చెందింది. ఖండవల్లి శత జయంతి, కళాశాల స్వర్ణోత్సవాలు 2008లో హైదరాబాదులో ఘనంగా జరిగా యి. ఈ సందర్భంగా ప్రత్యేక సంచికను ప్రచురించారు.

# వరదాయకుడు లక్ష్మీనరసింహుడు



తెలంగాణలోని ప్రముఖ ఆలయాలలో ఒకటైన, ఉమ్మడి నల్లగొండజిల్లా ప్రస్తుత యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రము సమీపములో ఎత్తయిన గుట్టపై ఉన్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయములో మార్చి 1నుండి మార్చి 11వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగనున్నాయి. ఋష్యశృంగ మహర్షి, శాంతల పుత్రుడు యాదమహర్షి చిన్నతనం నుంచే హరి భక్తుడు. ఆంజనేయస్వామి సలహాపై ప్రస్తుతం యాదగిరిగా పిలవబడుతున్న ప్రదేశంలో చాలా కాలం తపస్సు చేశారు. అప్పుడు ఒక రాక్షసుడు ఆహార అన్వేషణలో అటుగావచ్చి నిశ్చల తపస్సులో వున్న ఈ ఋషిని చూసి తినబోయాడు. ఆ విషయం తపస్సులోవున్న ఋషికి తెలియలేదు గానీ, ఆయన ఎవరి గురించైతే తపస్సు చేస్తున్నాడో ఆ శ్రీ హరి ఆయుధం అయిన సుదర్శన చక్రం వచ్చి ఆ రాక్షసుని సంహరించింది. అది చూసిన ఋషి ఆ సుదర్శన చక్రాన్ని పలు విధాల ప్రార్థించి, భక్తులకు ఏవిధమైన బాధలూ కలుగకుండా దుష్ట సంహారం చేస్తూ అక్కడే వుండిపొమ్మని కోరగా ఆ సుదర్శనము అనతికాలము లోనే అక్కడ వెలయ బోవుచున్న లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ శిఖరాన షట్కోణాకారాన వెలసి స్వామి దర్శనానికి వచ్చు భక్తులను సదా కాపాడుతూ వుంటానని వరమిచ్చి అంతర్ధానం అయినట్లు కథనం. యాద మహర్షి తన తపస్సుని కొనసాగించగా, ఆయన తపస్సుకి మెచ్చి నరసింహస్వామి ప్రత్యక్షమై, యాద మహర్షి కోరిక మీద అక్కడ లక్ష్మీ నరసింహస్వామి గా వెలిశాడు. ఆ ఋషి కోరిక మీదే ఆ కొండ యాదగిరిగా ఋషి పేరుమీద ప్రసిద్ధికెక్కింది. ఆ ఋషి తపస్సు చేసింది, స్వామి ప్రత్యక్షమైంది కొండక్రిందవున్న పాత లక్ష్మీ నరసింహస్వామి గుడి దగ్గర అని అంటారు. యాద మహర్షి కోరిక మీదే ఆంజనేయస్వామి యాదగిరిలో క్షేత్రపాలకుడుగా వున్నాడు. ప్రహ్లాదుని రక్షించటానికి, అహోబిలంలో నరసింహస్వామి స్తంభాన్ని చీల్చుకుని వచ్చి హిరణ్యకశిపుని సంహరించిన తర్వాత ఆ భీకర రూపాన్ని శాంత పరచటం ఎవరికీ సాధ్యం కాలేదట. అప్పుడు దేవతలంతా లక్ష్మీదేవిని ప్రార్థిస్తే ఆమె ప్రత్యక్షమై స్వామిని శాంతింప చేసిందట. అప్పుడు ప్రహ్లాదుడు స్వామిని అక్కడే ప్రసన్న రూపంలో కొలువై వుండమని కోరాడట. అయితే స్వామి అతి భీకర రూపంలో దర్శనమిచ్చిన ఆ ప్రదేశంలో శాంత రూపంతో కొలువై వుండటం లోక విరుద్ధమని అక్కడికి సమీపంలో వున్న యాదగిరిలో లక్ష్మీ నరసింహస్వామి గా లోక కళ్యాణార్థం కొలువు తీరుతానని బయల్దేరారు, లక్ష్మీ సమేతుడై కొండపై గల గుహలో వెలిశారు. ఆయనవెంట ప్రహ్లాదుడూ, సకల దేవతలూ వచ్చి ఆయనతోపాటు ఇక్కడ కొలువుతీరి స్వామిని సేవిస్తూ వచ్చారట. రాక్షస సంహారంచేసి లోక కళ్యాణం చేశారని సంతోషంతో స్వామివారి కాళ్ళని బ్రహ్మదేవుడు ఆకాశ గంగతో కడిగాడట. ఆ ఆకాశ గంగ లోయలలోంచి పారి విష్ణు పుష్కరిణిలోకి చేరింది. ఈ పుష్కరిణికి కూడా చాలా ప్రాముఖ్యం వుంది. ఇందులో స్నానంచేసి స్వామిని సేవించినవారికి సకల కోరికలూ తీరుతాయి. ఇక్కడ పితృకార్యాలు చేస్తే పితృ దేవతలు తరిస్తారు. చాలామంది భక్తులు ఆరోగ్యం, గ్రహపీడా నివారణ, వగైరా కోరికలతో కొన్నాళ్ళపాటు ఇక్కడ వుండి విష్ణు పుష్కరిణిలో స్నానం చేసి స్వామిని సేవిస్తారు. అంతేగాక ఇప్పటికీ రోజూ రాత్రుళ్ళు ఆ చుట్టుప్రక్కల కొండలమీద తపస్సు చేసుకుంటున్న ఋషులు విష్ణు పుష్కరిణిలో స్నానంచేసి స్వామిని అర్చిస్తారట. దానికి నిదర్శనంగా వారు వచ్చేటప్పుడు మృదంగ ధ్వనులు వస్తాయట. పాదాల గుర్తులు కొందరు చూశారుట. వారు స్వామిని అర్చించిన గంధ పుష్పాదులు కూడా నిదర్శనమం టారు. మెట్ల మార్గాన వెళ్తే దోవలో శివాలయం కనబడుతుం ది. ఇక్కడ శివుడు లక్ష్మీ నరసింహస్వామి కన్నా ముందు స్వయంభూగా వెలిశాడు. ఇంకో విశేషం .. ఈ మెట్లు ఎక్కి స్వామిని సేవించినవారి కీళ్ళ నొప్పులు తగ్గుతాయని భక్తుల విశ్వాసం యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ ముఖద్వారం యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రం నల్గొండ జిల్లాలో ప్రముఖ మైన దివ్య క్షేత్రం: యాదగిరి గుట్టకు సంబంధించిన కథకు మూలం వాల్మీకి రామాయణంలో వున్నది. విభాండక ఋషి కుమారుడు రుష్యశృంగుడు. అతని కుమారుడు హాద ఋషి, అతనినే హాదర్షి అని కూడ అంటారు. అతను నరసింహ స్వామి భక్తుడు. అతనికి స్వామివారిని ప్రత్యక్షంగా చూడాలని కోరిక పుట్టింది. ఆంజనేయస్వామి సలహా మేరకు తపస్సు చేయగా స్వామి ప్రత్యక్షమవుతాడు. ఆ ఉగ్ర నరసింహ మూర్తిని చూడలేక శాంత స్వరూపంతో కనిపించమని యాదర్షి కోరగా స్వామి వారు కరుణించి లక్ష్మీ సమేతుడై దర్శన మిచ్చి "ఏంకావాలో కోరుకో" మంటే యాదర్షి స్వామి వారికి "శాంత మూర్తి రూపంలోనె కొలువై కొండపై ఉండి పొమ్మని కోరాడు. ఆవిధంగా లక్ష్మి నరసింహ స్వామి కొండపై అలా కొలువై ఉండి పోయాడు.కొన్నాళ్ళకు స్వామివారిని వేర్వేరు రూపాల్లో చూడాలనిపించి యాదర్షి మరలా తపస్సు చేశాడు. అతని కోరిక మేరకు స్వామి వారు జ్వాలా, యోగా, నంద, గండబేరుండ, నారసింహ రూపాల్లో దర్శనమిచ్చాడు. అందుకే ఈ క్షేత్రాన్ని పంచ నారసింహ క్షేత్రం అంటారు. ఆ ఋషి కోరిక మీదే ఆ కొండ యాదగిరిగా ఋషి పేరుమీద ప్రసిద్ధికెక్కింది. బ్రహ్మోత్సవాలు తొలిరోజు ఈ నెల 1న విశ్వక్సేన ఆరాధనతో ఆరంభమై అలంకార అవతార సేవలతో కొనసాగి మార్చి 11న చక్రస్నానం, మహాపూర్ణాహుతితో ముగుస్తాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా 1న ఉదయం 10 గంటలకు విశ్వక్సేన ఆరాధన, స్వస్తివాచనం, రక్షాబంధనం, సాయంత్రం మృత్సాంగ్రహణం, అంకురారోహణ పర్వాలు నిర్వహిస్తారు. 2 ఉదయం 8 గంటలకు అగ్ని ప్రతిష్ట, 11 గంటలకు ధ్వజారోహణం, సాయంత్రం 6:30 గంటలకు భేరీ పూజ, హవనం, దేవతాహ్వానం నిర్వహిస్తారు. 3న ఉదయం తొమ్మిది గంటలకు మత్స అవతార అలంకార సేవ, వేద పారాయణం, రాత్రి 7 గంటలకు శేష వాహన సేవ, 4న ఉదయం 9 గంటలకు వటపత్ర శాయి అలంకార సేవ , రాత్రి 7 గంటలకు హంస వాహన సేవ, 5 ఉదయం 9 గంటలకు శ్రీకృష్ణలంకార సేవ, రాత్రి 7 గంటలకు పొన్నవాహన సేవ, 6న ఉదయం 9 గంటలకు గోవర్ధన గిరి దారి అలంకార సేవ, రాత్రి 7 గంటలకు సింహ వాహన సేవ, 7న ఉదయం 9 గంటలకు జగన్మోహిని అలంకార సేవ, రాత్రి 7 గంటలకు అశ్వవాహన సేవ, తదుపరి శ్రీ స్వామి వారి ఎదుర్కోలు ఉత్సవం నిర్వహిస్తారు. 8న ఉదయం 9 గంటలకు శ్రీరామ అలంకార హనుమంత వాహనం సేవ , రాత్రి 8 గంటలకు గజవాహన సేవ, శ్రీ స్వామి అమ్మవార్ల తిరు కళ్యాణోత్సవం నిర్వహిస్తారు. 9వ తేదీన ఉదయం 9 గంటలకు మహా విష్ణు అలంకారం, గరుడోత్సవము, రాత్రి 8 గంటలకు దివ్యవిమాన రథోత్సవం, 10వ తేదీన ఉదయం 10.30 గంటలకు మహా పూర్ణాహుతి, చక్రతీర్థం, సాయంత్రం 7 గంటలకు శ్రీ పుష్పయాగం, దేవతో ద్వాసన, 11వ తేదీన ఉదయం 10 గంటలకు శ్రీ స్వామివారికి అష్టోత్తర శతకటాభిషేకం, రాత్రి 9 గంటలకు శ్రీ స్వామివారి శృంగార డోలోత్సవంతో ఉత్సవాలు పరిసమాప్తమవుతాయి. దేవస్థానం ఈఓ భాస్కర్ రావు నేతృత్వంలో అధికారులు, అర్చకులు, సిబ్బంది వివిధ శాఖల అధికారుల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు.

# ఎన్డీఆర్ఎఫ్ కృషితో విద్యార్థి మృతదేహం వెలికితీతా





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండలం లోని గుండాల అంబా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ని, కోనేరులో రెండు రోజుల క్రితం జేపీ నగర్ హాస్టల్ లో ఉంటూ చదువుకుంటున్న ఓమెష్ 17 కోనేరులో స్నానానికి వెళ్లి పడిపోయాడు విద్యార్థి ఆచూకీ కోసం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఉదయం 7 గంటల నుంచి అధికారులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. జిల్లా ప్రభుత్వ యంత్రాంగం, పోలీసులు,అధికారులు కష్టపడి శుక్రవారం మృతదేహం కనుగొని ఎన్డీ ఆర్ ఎఫ్ బృందం సభ్యులు క్రేన్ సహాయంతో మృతదేహాన్ని వెలికితీశారు.కోనేరు ప్రక్కన మరొక కోనేరు ఉండటంతో ఆ కోనేరు నీటిని తోడి వేసి చూడగా,120 ఫీట్ల లోతు లో మృతదేహం కనిపించినట్లు గుర్తించారు.ఆలయ ప్రాంగణంలో విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు, స్థానికులు భక్తులు మృతదేహాన్ని చూసి బోరున విలపించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, సంజీవ్ యాదవ్, సురేందర్ రెడ్డి, కిసాన్ సెల్ నాయకుడు పర్వత్ రెడ్డి,తది తరులు పాల్గొన్నారు. సీఐ విష్ణు వర్ధన్ రెడ్డి,అధికారులు మృతుని బంధువులు మిత్రులు అన్నారు.

# ఎమ్మెల్సీ కవితకి స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు విజయ్ గౌడ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వెలమ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలోనిర్వహిస్తున్నటువంటి బీసీ కుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి వెళ్తున్న తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం దగ్గర పెద్ద ఎత్తున స్వాగతం పలికిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్,అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ భావన మధు, మనోహర్ రెడ్డి, శ్రీను, బాజిరెడ్డి, సైదులు గౌడ్, మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు ఎముక జంగయ్య, యగంపల్లి మాజీ సర్పంచ్ రాజు రెడ్డి, భీమయ్య గౌడ్ ,పరశురాములు, తాండ్ర మాజీ సర్పంచ్ సుశీల ఈశ్వరయ్య , జాగృతి అధ్యక్షులు దారమోని గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం కు తరలిన సింగరేణి ఆర్జీ1 బృందం



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** శ్రీశైలం ఎస్ఎల్ బి సి సొరంగం సహాయక చర్యల్లో పాల్గొనేందుకు సింగరేణి రామగుండం ఏరియా 1 బృందం గోదావరిఖని నుంచి తరలి వెళ్ళింది. శుక్రవారం స్థానిక జిఎం కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమానికి ఆర్ జీవన్ జీఎం డి లలిత కుమార్ హాజరై బస్సు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాద ఘటన జరిగిన వెంటనే సింగరేణి సీ అండ్ఎండీ ఎన్.బలరాం ఆదేశాల మేరకు రేస్క్యు ఉద్యోగుల టీం లను వెంటనే సహాయక చర్యలలో పాల్గొనాలని ఆదేశాలు జారి చేశారని,దీనిలో భాగంగా ఆర్జీ1 ఏరియా నుండి 30 మంది ఉద్యోగులను పంపిస్తున్నట్లు చెప్పారు.వీరిలో జి.డి.కే1 అండ్3,జిడికే2 అండ్ అండ్2ఎ ఇంక్లైన్ ఉద్యోగులు ఉన్నట్లు తెలిపారు.ముందుగా సహాయక పనులల్లో పాల్గొనడానికి వెళుతున్న రామగుండం ఏరియా %-% 1 ఉద్యోగులను అభినందించారు.రెస్క్యు అధికారులు,సూపర్ వైజర్ల పర్యవేక్షణలో రేస్క్యు ఆపరేషన్ లో పాల్గొనాలని సూచించారు.ఇది ఒక గొప్ప అవకాశమని, ఆపరేషన్ లో పాల్గొన్న వారికి అభినందిస్తూ ప్రశంసా పత్రంతో అభినందించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో యస్ఓటు జిఎం గోపాల్ సింగ్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్,సీనియర్ పిఒ శ్రావణ్ కుమార్,సంక్షేమ అధికారులు గణేష్,ఇక్బాల్ షరీఫ్ పాల్గొన్నారు.



**అగ్నిధార న్యూస్(సంగారెడ్డి జిల్లా)** జహీరాబాద్ నియోజకవర్గ ము ,స్థానిక వశిష్ఠ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. పాఠశాల ల్లో, కళాశాల ల్లో విద్యార్థులు శారీరికంగా దృఢంగా, మానసికంగా ఎదగడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయి అని వశిష్ఠ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిద్ధారెడ్డి అన్నారు. కళాశాల యాజమాన్యం ప్రతి సంవత్సరం ఔట్ డోర్ గేమ్ లు అనై కబడి, కోకో ,క్రికెట్ వీటితో పాటు ఇండోర్ గేమ్స్ అయిన క్యారమ్స్, చెస్ లు, క్విజ్ పోటీలు నిర్వయించి ప్రతి విజేత టీమ్ కి విన్నర్ ప్రైజ్ లు మరియు రన్నర్ టీమ్ లకు కూడా కప్ లు పథకాలు ఇచ్చి విద్యార్థులకు ప్రోత్సాహిస్తారు. చదువు తో పాటు చక్కని క్రమ శిక్షణ నతో విద్యార్థులు ఎదగాలని అధ్యాపక బృందం కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మారుతి రావు పాటిల్, డైరెక్టర్ లు అమర్నాథ్, సంజీవ్ రావ్,శశికాంత్ ,శంకర్ రావు,సంగన్న,శ్రీనివాస్,తదితరులున్నారు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

## తలకొండపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రతి విషయం రాజకీయంగా చూడడం విడ్డూరమని అని ఎస్ఎల్బీసీ టన్నెల్ దగ్గరికి బిఆర్ఎస్ నాయకులు రాజకీయం లబ్ది కోసం వెళుతున్నారు, సలహాల కోసం వెళ్ళాలి అనుకుంటే మీ పార్టీలో ముఖ్య నాయకులు మాత్రమే వెళ్లి ఇవ్వొచ్చు మీ సలహాలు, హంగులు, అర్భటాలతో వెళ్లాల్సిన అవసరంఏముంది ,అని ఇప్పటికైన మీరు ముందు ప్రభుత్వం పైన విమర్శలు మానుకొని సలహా సూచనలు చేయండి.అని తల కొండపల్లి మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఎస్ఎల్బీసీ టన్నెల్లో చిక్కుకున్న ఎనిమిది మందిని రక్షించేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిజాయితీగాప్రయత్నిస్తోంది,ప్రాజెక్టుల నిర్మాణాల్లో, టన్నెల్ తవ్వకాల్లో ప్రమాదాలు, విపత్తులు సంభవించడం అప్పుడు అప్పుడు అనుకోకుండా జరుగుతూనే ఉంటవి,ఈ ఘటనను ఆసరాగా చేసుకొని బీఆర్ఎస్ నేతలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు రాలేదు అని కేటీర్ విమర్శించడం విడ్డురంగా ఉంది,అన్నారు.ప్రభుత్వ మంత్రులు 24 గంటలు అక్కడే ఉండి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు,సీఎం రావడం వల్ల సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతుంది అని ఉద్దేశంతో రావడం లేదు అని ఆయన అన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల కేంద్రంలో గత వారం రోజుల క్రితం రాజు నా వ్యక్తి అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి , బాధిత కుటుంబానికి సానుభూతి తెలుపుతూ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరుపున అండగా ఉంటాం అని 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, టిపిసిసి రాష్ట్ర కిసాన్ కార్యదర్శి మోహన్ రెడ్డి ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మ నరసింహ, గోపల్లి రమేష్, బోల యాదగిరి, గణేష్, శేఖర్, ముదిరాజ్ జూలపల్లి శ్రీనివాస్, పురుషోత్తం సురేష్, రామస్వామి, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉద్యోగ మేళా

## టాస్కు సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి నియోజకవర్గం లోని ఆమనగల్ ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో మహిళలకు ఉద్యోగ జాబ్ మేళా నిర్వహించడంజరుగుతుంది.తేది :- 02.03.2025 ఆదివారం ఉదయం 10:00 గం.లకుస్థలం:- ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం, కాటన్ మిల్ ఎదురుగ హైదరాబాద్ రోడ్డు,తుక్కుగూడ లోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ లో నందు కేవలం మహిళలకు మాత్రమే ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది అని తెలంగాణ టాస్కు సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఉద్యోగులకు బస్సు సౌకర్యం తో పాటు ఉచిత భోజన వసతి ఇన్స్యూరెన్స్. పి ఎఫ్ విద్య అర్హతలు 10 వ తరగతి పాస్%ఫెయిల్,ఇంటర్,డిగ్రీ, ఐటిఐ, పాలిటెక్నిక్ పాస్%ఫెయిల్,వయసు 18 - 33, సంవత్సరాలు అని తెలంగాణ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు.ఇప్పటికే కల్వకుర్తి నియోజకవర్గం వివిధ గ్రామాల నుండి 100 మందికిపైగా మహిళలు ఉద్యోగంలో చేరి రోజువారి విధులకు హాజరవుతున్నారు.ఈ అవకాశాన్ని ఆమనగల్ పట్టణ మరియు పరిసర ప్రాంత మహిళలందరూ సద్వినియోగం చేసుకోగలరు.అని టాస్క్ సి ఓ ఓ ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

# సమస్యలు పరిష్కరించండి

## ఎమ్మెల్యే కు ఆర్ఎఫ్సిఎల్ కాంట్రాక్టు కార్మికుల వినతి



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఆర్ ఎఫ్ సి ఎల్ కాంట్రాక్టు కార్మికులు చేశారు.ఈ మేరకు శుక్రవారం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆ సంఘం అధ్యక్షులు నేలకంటి రాము ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ఆర్ ఎఫ్ సి ఎల్ కాంట్రాక్టు కార్మికులకు అండగా ఉంటామని,సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ చిట్టబోయిన రాజ్ కుమార్,మాజీ కార్పొరేటర్ కందుల సతీష్,హోటల్ శంకర్, మల్లేష్,రమేష్ రెడ్డి,ఎరుకల అంజి,దాత శ్రీనివాస్,దూస రాజేష్,జనగామ శ్రీనాథ్,సొల్లు కుమార్,శ్రీనివాస్,తరుణ్,మరి కుమారస్వామి,శ్రీనివాస్ ఆనంద్,జస్వంత్,బిక్షపతి,ఫిరోజ్ ఉన్నారు.

# రోడ్డు క్లీనింగ్ మిషన్ ప్రారంబించిన కాంగ్రెస్ నాయకులు



## సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండల కేంద్రంలో ప్రభుత్వం నుండి నూతనంగా మంజూరైన రోడ్డు క్లీనింగ్ మిషన్ ను మండల కేంద్రంలో ప్రారంభించిన సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్.మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల కేంద్రంలోని వివిధ కాలనీలలో రోడ్ల పై ఉన్న చెత్త చెదారం శుభ్రపరచు కోవాలని,ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో సత్యపాల్ మరియు, సెక్రెటరీ గిరి, కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి, శ్రీను, పురుషోత్తం, భరత్, పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో బిందు సేద్యం పరిశీలన



**అగ్నిధారన్యూస్(సంగారెడ్డి జిల్లా)** జహీరాబాద్ నియోజకవర్గ ము, జహీరాబాద్ మొగుడంపల్లి మండలంలో బిందు సేద్యం తో పంటల సాగుకు పరిశీలించి న సంగారెడ్డి జిల్లా ఉద్యనవవ అధికారి సోమేశ్వర రావు.తెలంగాణ ఉద్యానవన శాఖ పథకం ద్వారా రైతులకు రాయితీ లపై అందజేసి న బిందు సేద్య పరికరాల వినియోగాన్ని ప్రత్యేకంగా క్షేత్ర స్థాయిలోపర్యటించి తనిఖీ చేశారు. మండలం లోని మల్చేల్మా,మొగుడంపల్లి, చిన్న హైదరాబాద్ గ్రామాలలో ఆయన వ్యవసాయ భూములను సందర్శించి సూక్ష్మ సేద్య పరికరాలతో సాగులో ఉన్న పంట పొలాలను అమర్చిన పరికరాలను పరిశీలించి నారు. బిందు సేద్యాన్ని అమలు చేస్తున్న రైతులను ఉద్దేశించి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ విధానం ద్వారా నీటినిపొదుపు చేసుకోవడం తో పాటు అధిక దిగుబడి సాధించవచ్చని వివరించారు.క్షేత్ర పర్యటన లో జైన్ డ్రిప్ డి సి ఓ విజయకుమార్, నేటఫీమ్ డిసిఓ పాండు,గొల్ల రాజరమేష్, స్వామి రైతులు అంజన్న,శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకున్న రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

# శ్రీ అక్షర గ్రామర్ స్కూల్లో ఘనంగా నేషనల్ సైన్స్ డే



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :**జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు కొన్ని ప్రయోగాలను స్వయంగా చేసి చూపించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ ప్రహ్లాద్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో పాఠ్యాంశాలను బోధించేటప్పుడు సమయానుకూలంగా ప్రయోగాలు నిర్వహించడం వల్ల విద్యార్థులలో కుతూహలం,ఆకాంక్ష పెంపొందించాలన్నారు .జాతీయ విజ్ఞాన దినోత్సవమును భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 న జరుపుకుంటారు. రామన్ ఎఫెక్ట్ను కనిపెట్టిన చంద్రశేఖర వేంకట రామన్ 28-02-1928న తన పరిశోధనా ఫలితాన్ని ధృవపరచుకున్నాడు. ఆయన ఈ పరిశోధన ఫలితాన్ని ధృవపరిచిన ఈ రోజును (ఫిబ్రవరి 28) నేషనల్ సైన్స్ డే గా జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ప్రహ్లాద్ రెడ్డి ఉపాధ్యాయులు నాగమణి, సువర్ణ, ప్రవళిక, కల్పన, కృష్ణమ్మ, నాగమణిషా, సాజిదా బేగం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మిక పక్షపాతి వర్ధంతి వేడుకలు

## ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ



**అగ్ని ధార న్యూస్,(రామగుండం):** సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు, యూనియన్ కు ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు దివంగత మొండన్న చేసిన సేవలు శ్లాఘయమని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టి.కృష్ణ అన్నారు.గోదావరిఖని గాంధీ నగర్ ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు దివంగత డి.మొండన్న 22వ వర్ధంతి సభ నిర్వహించారు.ఈ సందర్భంగా మొండన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొండన్న ఎన్ని నిర్బంధాలు వచ్చిన అక్రమ కేసులు బనాయించినప్పటికీ ఒక సింగరేణి కార్మికుడిగా పనిచేస్తూ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎదిగారన్నారు.బాయి దొరల జులూంకు వ్యతిరేకంగా, సింగరేణిలో కొనసాగుతున్న వెట్టి చాకిరికి వ్యతిరేకంగా కార్మికులను ఐక్యం చేసి అనేక పోరాటాలు చేశారన్నారు.సమస్యలను పరిష్కరించిన ఘనత మొండన్నకు దక్కిందన్నారు. సింగరేణిలో కరెంటు, మంచినీటి సమస్య గుడిసెల సమస్యల పై యాజమాన్యం తో కొట్లాడి కార్మికుల పక్షాన నిలబడ్డాడనీ నిరంతరం కార్మిక వర్గ ప్రయోజనాల కోసం ఎనలేని కృషి సాగించాడన్నారు. ప్రస్తుతం కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఫాసిస్ట్ విధానాలతో పాలన కొనసాగిస్తుందని, కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా తీసుకొచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసేందుకు కార్మిక హక్కులను బడ పెట్టుబడి దారులకు తాకట్టు పెట్టారన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ సర్కారు కార్మికులను ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందన్నారు.ఎన్నికలకు ముందు ప్రజలకు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందని ఆరోపించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాల కు వ్యతిరేకంగా బలమైన కార్మిక ఉద్యమాలను నిర్మించినప్పుడే మొండన్న కు నిజమైన నివాళులు అన్నారు.ఈ వర్ధంతి సభలో సీ పీ ఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్,బి.అశోక్,ఐ.రాజేశం,ఐ ఎఫ్ టీ యు నాయకులు ఈ రాజేందర్, పిఎన్. భూషణం,ఎం.కొమరయ్య, ఎడ.రవి కుమార్,ఎస్.ప్రసాద్,సదయ్య,ఎనగంటి లడ్డు,గాండ్ల.సమ్మయ్య, ఐ.సాంబయ్య,కే.మల్లేశం,ప్రవీణ్,దుర్గం పోచన్ .కే వెంకటమ్మ,రాజేశ్వరి,అన్వేష్,సంపత్ పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందుతున్న.. వారికి ఘనంగా సన్మానం



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఫిబ్రవరి 28.:**మందమర్రి ఏరియాస్థానికఇల్లందుక్లబ్‌లోజి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలోమందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయం లో అసిస్టెంట్ సూపర్ ఇండెంట్, స్పెషల్ గ్రేడ్ గా విధులు నిర్వహిస్తున్న ముప్పిరి మధుసూదన్ రావు ఈనెల పదవి విరమణ పొందుతున్న సందర్భంగా.. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి .దేవేందర్ జ్ఞాపికను అందజేసి, శాలువా కప్పి, ఘనంగా సన్మానించారు. మరియుజిమందమరి జనరల్ మేనేజర్ కార్యాలయంలోజనరల్ మజ్దూర్ గా ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ మందమర్రి లో పనిచేస్తున్న గుజ్జ చందర్, ఈనెల పదవి విరమణ పొందుతున్న సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ జ్ఞాపకను అందజేసి, శాలువ కప్పి, ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జి.ఎం జి.దేవేందర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని అన్నారు, పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సంతోషంగా వారి జీవనం జరగాలని వారు అన్నారు.ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో.. ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఇన్చార్జి పర్సనల్ మేనేజర్ కె.మైత్రేయ బందు, జనరల్ మేనేజర్ కార్యాలయ అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు, కార్యాలయ సిబ్బంది, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి రిటైర్మెంట్ అయిన కార్మికులకు పెరిగిన పెన్షన్ వెంటనే చెల్లించాలి..



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఫిబ్రవరి 28.:**11వ వేజ్ బోర్డు కాల పరిమితులో.. రిటైర్మెంట్ అయిన కార్మికులకు పెరిగిన పెన్షన్ ను వెంటనే చెల్లించాలని,సింగరేణి సి %డ% ఎండికి విశ్రాంత కార్మిక సంఘం బహిరంగలేక.తేదీ: 28 ఫిబ్రవరి, మంచిర్యాల జిల్లా కేంద్రంలో సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం సమావేశమై,11వ వేజ్ బోర్డు కాల పరిమితులో రిటైర్మెంట్ అయిన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని సింగరేణి సి అండ్ ఎం.డి బలరాం నాయక్ కి, మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం బహిరంగ లేక వ్రాయడం జరిగినది. 1.7.2021 నుండి, 31.5.2023 వరకు, 11వ వేజ్ బోర్డు కాల పరిమితులో రిటైర్డ్ అయిన విశ్రాంత కార్మికులకు పెన్షన్ లను సవరించి అమలు చేయాలని, అదేవిధంగా పదకొండవ వేజ్ బోర్డ్ లో రిటైర్డ్ అయిన విశ్రాంత కార్మికులకు 44 నెలల పెరిగిన పెన్షన్, ఏరియర్స్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలను ను వెంటనే చెల్లించాలని కోరినారు. రిటైర్మెంట్ కార్మికులకు రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలను వెంటనే ఇవ్వాలని కోరినారు. వితంతువు పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని సింగరేణిలో మారుపేరులను వెంటనే సరి చేయాలని సిపిఎంఆర్ ఎస్ మెడికల్ కార్డుకు సంబంధించిన భార్యాభర్తలకు అధికారులకు మాదిరిగానే, 25 లక్షల వరకు వైద్యం అందించాలని కోరుతున్నాము. స్వంత గృహాలు లేని విశ్రాంత కార్మికులకు 200 గజాల స్థలాన్ని కేటాయించాలని అర్హులైన విశ్రాంత కార్మికులకు తెల్ల రేషన్ కార్డులను ఇవ్వాలని,జూలై 2021 నుండి సకాలంలో పెరిగిన పెన్షన్ అమలు చేయకపోవడం వలన దాదాపు 3,000 మందికి పైగా..విశ్రాంత కార్మికులు 11వ వేజ్ బోర్డు కాలములో పెరిగిన జీతానికి అనుగుణంగా, పెన్షన్ పెరగక పోవడం వలన విశ్రాంత కార్మిక కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని వెంటనే పెన్షన్ అమలు పరచాలని, విశ్రాంత కార్మికులకు రావలసిన 44 నెలల పెరిగిన పెన్షన్ ఏరియర్స్ ను వెంటనే చెల్లించాలని, 11వ వేజ్ బోర్డులో దిగిపోయిన ఒక్కొక్క కార్మికునికి ప్రతినెల 3 వేల నుండి, 6000 పై చిలుకు వరకు పెన్షన్ పెరగడమే కాకుండా 44 నెలల ఏరియర్స్ లక్ష పైచిలుకు కార్మికులకు చెల్లించినట్లయితే, లక్ష పై చిలుకు నుండి రెండు లక్షలపై చిలుకు వరకు ఏరియర్స్ వచ్చే అవకాశం ఉందని తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్న విశ్రాంత కుటుంబాలకు ఈ సమస్య పరిష్కారం చూపినట్లయితే, ఎంతో ఉపయోగపడుతుందని 11వ వేతన ఒప్పందంలో బేసిక్ పై పెరిగిన పెన్షన్ ను అమలుపరిచే విధంగా తమరు వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వగలరని కోరుతున్నాము. ఈ కార్యక్రమములో అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులు బూర్ల జ్ఞాని, కార్యదర్శి అడిచర్ల రాజేశం, ఆర్గనైజింగ్ కార్యదర్శి కాటం లక్ష్మణ్, నాయకులు కార్యవర్గ సభ్యులు బి లక్ష్మీనారాయణ గౌడ్, నారాయణరావు, అంకం చంద్రయ్య ,పి రామ్ రెడ్డి ,ఎం రాజయ్య రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# యుపిఎస్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** జాతీయ సైన్స్‌దినోత్సవ వేడుకలు స్థానిక ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలోని దుర్గయ్య పల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యా ర్థులు స్వీయ ఆలోచనా ప్రతిభతో విజ్ఞానపరమైన సైన్స్, గణితావిష్కరణలను ప్రదర్శించారు. తరగతుల వారీగా పాఠశాల ఆవరణలో సైన్స్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో చిన్నారులు తయారుచేసిన ప్రాజెక్టులు ప్రదర్శించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక మాట్లాడుతూ.. సర్ సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న 'రామన్ ఎఫెక్ట్ ' ఆవిష్కరించిన సందర్భంగా అదే రోజును భారత ప్రభుత్వం జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందని విద్యార్థులకు వివరించారు. ఆయన పరిశోధనకు 1930లో నోబెల్ బహుమతి కూడా వచ్చిందన్నారు. తమ పాఠశాల విద్యార్థులు కూడా అంతటి ప్రతిభా పాటవాలతో విజ్ఞానాన్ని ఆభరణంగా ధరించాలని ఆశాభావం వ్యక్తం చేశా రు. విద్యార్థులకు తోడ్పాటు అందించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు. అంతకుముందు ఉపాధ్యాయురాలు ప్రమీల ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న కోతుల బెడద పరిష్కారానికి గులేరు ను తయారుచేసి విద్యార్థులకు ప్రదర్శించి చూపించారు. గులేరు సహాయంతో కోతుల బెడద తొలగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానికులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొత్త జైకా ఫుడ్ కోర్డ్ రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** గోదావరిఖని రాజేష్ టాకీస్ పక్కన కొత్తగా నిర్మించిన జైకా ఫుడ్ కోర్ట్ రెస్టారెంట్ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నజీం గతంలో కూడా జైహో మండి రెస్టారెంట్ నడుపుతూ 10 మందికి ఉపాధి కల్పించారని తెలిపారు. ఈ యొక్క రెస్టారెంట్ లో 10 నుండి 15 మందికి ఉపాధినిస్తూ వారి కుటుంబానికి అండగా నిలుస్తున్న యూత్ కాంగ్రెస్ నజీంకి మైనార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నజీంకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

# పదోన్నతి పై వెళుతున్న అధికారిని ఘనంగా.. సన్మానించిన అధికారులు..



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఫిబ్రవరి 28.:** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని, కాన్ఫరెన్స్ హాల్లో లో.. జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, మందమర్రి ఏరియా కేకే గ్రూప్ ఏజెంట్ గా విధులు నిర్వహిస్తున్న రాందాస్ మందమర్రి ఏరియా నుండి పదోన్నతి పై కార్పొరేట్ కు వెళ్తున్న సందర్భంగా.. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి . దేవేందర్ ,ఉన్నతాధికారులు జ్ఞాపికను అందజేసి, శాలువా కప్పి,ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జి.ఎం జి.దేవేందర్ మాట్లాడుతూ...ప్రతి ఒక్క అధికారికి ఉన్నత పదవులు రావడం ఉన్న స్థలము నుండి వేరొక స్థలంలోకి వెళ్లడం అనివార్యం అని అన్నారు.ఈ సందర్భంగా రాందాస్, మందమర్రి ఏరియాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో.. ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్,జనరల్ మేనేజర్ కార్యాలయ మరియు అన్ని గనుల,అన్ని డిపార్ట్మెంట్ల హెచ్.ఓ.డి లు, అధికారులు, పాల్గొన్నారు.

# సీ ఈ ఆర్ క్లబ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఫిబ్రవరి 28.:**అంతర్జాతీయ మహిళా దినోత్సవంతేదీ:08 మార్చి, వేడుకల సందర్భంగా.. మందమర్రి ఏరియాలోని సి.ఈ.ఆర్ క్లబ్ లో 4. మార్చి, రోజున ఉదయం 10:00 గంటలకు, ఆటల పోటీలు జరుగును. కావున మందమర్రి ఏరియా లోని, ఉద్యోగుల కుటుంబ సభ్యులు( మహిళలు), మహిళా ఉద్యోగులు మరియు చుట్టుపక్కల గ్రామాల మహిళలు పాల్గొనాలని కోరుచున్నాం.తేదీ:08 మార్చి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున సి ఈ ఆర్ క్లబ్ లో మహిళా దినోత్సవ కార్యక్రమం తో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగును. అనంతరం గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతి, రెండవ బహుమతి, మూడో బహుమతి మరియు కన్సోలేషన్ బహుమతులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందిస్తారని పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# పాఠశాలలో జాతీయ సైన్స్ ఉత్సవం...



**అగ్నిధార న్యూస్, భీమారం మండలం, ఫిబ్రవరి 28:** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా భీమారం మండలం మన్నెగూడెం సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు సైన్స్ ప్రయోగాలు చేయడం జరిగింది. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సైన్స్ విభాగానికి చెందిన సేవ్ వాటర్, వాటర్ ఫిల్టరేషన్, బెడ్ ప్రాజెక్టు, ఇతర ప్రాజెక్టులు తయారుచేసి పిల్లలందరికీ ప్రాజెక్టు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థినీ విద్యార్థులు ఆసక్తిగా ప్రాజెక్టును చూసి వారి యొక్క అనుభూతుల్ని పంచుకున్నారు. సర్ సీవీ రామన్ రామన్ ఎఫెక్ట్ కాంతి పుంజమును కనుగొన్న రోజు కనుక ఈ రోజును జాతీయసైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నామని విద్యార్థులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వివరించారు. మానవులకు సైన్స్ ఎన్నో కొత్తవిషయాలు తెలియజేస్తుందని, శాస్త్రవేత్తలు విషయాలు మనకు తెలియజేస్తున్నారని, భవిష్యత్తులో విద్యార్థినీ విద్యార్థులు కూడా ఒక విశాయాన్ని పరిశీలుస్తూ దానిని అన్వేషస్తూ ఆలోచశక్తిని పెంచుతూ మంచి శాస్త్రవేత్తలు అవ్వాలని కోరుకుంటూన్నామని ప్రిన్సిపాల్ దాసరి పరంధామ్, కరస్పాండెంట్ తోగిటి జగదీశ్వర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

### క్షత గాత్రులను 108లో తరలింపు,
### జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం.
### అతివేగంతో ట్రావెల్ బస్సును డికొన్న రెండు కార్లు.
### ట్రాఫిక్ జాంతో భారీగా నిలిచిన వాహనాలు.



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా** : పెబ్బేరు సమీపంలో ఉన్న 44వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్న సంఘటన శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం హైదరాబాద్ లోని ఎల్ బి నగర్ కు చెందిన వారు ట్రావెల్ బస్సులో తిరుపతిలో జరుగు పెళ్లివేడుకకుబయలుదేరారు కర్నూల్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లుతున్న హెరిటీగా, టాటా హెక్జా కార్లు అతివేగంతో వస్తూ సైడ్ డివైడర్ డికొని ఎదురుగా వస్తున్న పెళ్లి ట్రావెల్ బస్సును డీ కొన్నాయి. ఈ ఘటనలో ట్రావెల్ బస్సులో ప్రయాణం చేస్తున్న 45మంది ప్రయాణికులకు స్వల్ప గాయాల పాలైన్నారు.రెండు కారులో ప్రయాణం చేస్తున్న వారిలో ముష్టి విష్ణు (30)మృతి చెందగా మిగతా వారి పరిస్థితి విషమంగా ఉండటంతో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.గాయాలపాలైన క్షతగాత్రులను వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. రోడ్డు ప్రమాదంతో జాతీయ రహదారిపై దాదాపుగా అర్థ గంటకు పైగా కిలోమీటర్ వరకు ట్రాఫిక్ జాంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి

# ముమ్మరంగా ముఖ్యమంత్రి ప్రోగ్రాం ఏర్పాట్లు





## పిన్ టూ పిన్ పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** మార్చ్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తికి వస్తున్న సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షిస్తున్నారుశుక్రవారం ఆయన పాలిటెక్నిక్ లో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ దగ్గరుండి పర్యవేక్షించారులిజన సమీకరణకు సంబంధించి ఆయా మండలాలనాయకులతో ప్రత్యేకంగా మాట్లాడి ఏర్పాట్లకి సంబంధించిన ఆదేశాలను జారీ చేశారుఅధికారులతో సమన్వయం చేస్తూ మొదటిసారి నియోజకవర్గానికి ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలన్నింటిని పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని సభను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలన్నారుముఖ్యమంత్రి రాక సందర్భంగా నిర్వహించబోయే కార్యక్రమాల సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజ కార్యక్రమం, ముఖ్యమంత్రి అద్దెకుండి విద్యాభ్యాసన చేసిన పార్వతమ్మ ఇంటి పరిశీలన, క్యాంపు కార్యాలయంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు, జూనియర్ కళాశాల ఆవరణలో చేపట్టే శంకుస్థాపన కార్యక్రమాల ఏర్పాట్లను, ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు పర్యవేక్షించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి హెూదాలో మొట్టమొదటిసారిగా నియోజకవర్గానికి ఎనుముల రేవంత్ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఆయన పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ పట్ట నాయకులు ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు అయనవెంట ఉన్నారు

# మృతుడు విద్యార్థి ఒమేష్ కుటుంబానికి అండగా ఉంటా

### టాస్క్ సీఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి






**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండలం,గుండాల గ్రామంలో అంబా రామలింగేశ్వర స్వామి దర్శనానికి వచ్చిగుండంలో ప్రమాదవశాత్తు పడి మరణించిన ఇంటర్ విద్యార్థి ఒమేష్ కుటుంబానికి అండగా ఉంటానని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు.విద్యార్థి ఒమేష్ మృతి తో వారి కుటుంబం తీవ్ర శోకంలో ఉన్న క్రమంలో వారి కుటుంబానికి తమవంతుగా, ఆసరాగానిలుస్తూ, మృతదేహాన్ని వారి స్వగ్రామం గోపాల్ పేట్ మండలం లోని మున్ననూర్ గ్రామానికి తరలించేందుకు ఉచిత ఐక్యత ఫౌండేషన్ అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈసందర్భంగా వారు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# మేరు కులస్తులను ఆదుకోవాలి

### మేరు కుల సంఘం నాయకులు గూడూరి లవన్ కుమార్



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** మేరు కులస్తులను ఆదుకోవాలని మేరు కుల సంఘం రామగుండం నాయకులు గూడూరి లవన్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా ఫిబ్రవరి 28 తారీకు ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా మేరుకులస్తులను శు భాకాంక్షలు తెలిపారు. ప్రపంచీకరణ పేరుతో రెడీమేడ్ దుస్తులు రావడంతో కుట్టు పని లేక టైలర్లు దుర్భార జీవితాలు గడుపుతున్నారని ఆవేదన చెందారు. మేరులు కుట్టు మిషన్ కంటిన్యూగా కూర్చొని కుట్టడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారని ఆవేదన చెందారు. కంటి చూపు సమస్య, నడునొప్పి ,కిడ్నీల సమస్య , మొదలైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 50 సంవత్సరాలు నిండిన మేరు కులస్తులకు పింఛన్ ఇవ్వాలనీ, అర్హులైన అందరికీ డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, టైలర్ షాప్ లకు ఉచిత కరెంటు ఇవ్వాలని, బ్యాంకులో వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు

# పాఠశాలలో జాతీయ సైన్స్ ఉత్సవం...




**అగ్నిధార న్యూస్, భీమారం మండలం, ఫిబ్రవరి 28:** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా భీమారం మండలం మన్నెగూడెం సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు సైన్స్ ప్రయోగాలు చేయడం జరిగింది. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సైన్స్ విభాగానికి చెందిన సేవ్ వాటర్, వాటర్ ఫిల్టరేషన్, బెడ్ ప్రాజెక్టు, ఇతర ప్రాజెక్టులు తయారుచేసి పిల్లలందరికీ ప్రాజెక్టు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థినీ విద్యార్థులు ఆసక్తిగా ప్రాజెక్టును చూసి వారి యొక్క అనుభూతుల్ని పంచుకున్నారు. సర్ సీవీ రామన్ రామన్ ఎఫెక్ట్ కాంతి పుంజమును కనుగొన్న రోజు కనుక ఈ రోజును జాతీయసైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నామని విద్యార్థులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వివరించారు. మానవులకు సైన్స్ ఎన్నో కొత్తవిషయాలు తెలియజేస్తుందని, శాస్త్రవేత్తలు విషయాలు మనకు తెలియజేస్తున్నారని, భవిష్యత్తులో విద్యార్థినీ విద్యార్థులు కూడా ఒక విశాయాన్ని పరిశీలుస్తూ దానిని అన్వేషస్తూ ఆలోచశక్తిని పెంచుతూ మంచి శాస్త్రవేత్తలు అవ్వాలని కోరుకుంటూన్నామని ప్రిన్సిపాల్ దాసరి పరంధామ్, కరస్పాండెంట్ తోగిటి జగదీశ్వర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# చికుర్తి ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం




**అగ్నిధార న్యూస్ "(సంగారెడ్డి)" సంగారెడ్డి :** జిల్లా న్యాల్ కల్ మండల పరిధిలోని చీకుర్తి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చీకుర్తి లో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేష్మ యాస్మిన్ ప్రారంభించారు. 6 నుండి 10వ తరగతి విద్యార్థులు పాఠ్యాంశాల లోని వివిధ రకాల భావనలకు సంబంధించిన, నమూనాలను, ప్రయోగాలను నిర్వహించారు. శాస్త్రీయ భావనల నిత్యజీవిత వినియోగంలో భాగంగా, వివిధ రకాల ఎగ్జిబిట్లను తయారు చేసి రూపొందించారు. మోడల్ హౌస్, పశువుల కాపరి చెప్పులు, గాలిలో గల వివిధ వాయువులు, షాపింగ్ , చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలందరికీ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూప రాణి , హంస ,రాజేశ్వరి, నీలకంఠయ్య ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్కానింగ్ కేంద్రాల తనిఖీ

### జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ.

### గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం.

**పెద్దపల్లి, ఫిబ్రవరి -28:** జిల్లాలో ఉన్న అన్ని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ క్రింద తనిఖీ చేయనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ తెలిపారు.

శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం%-%1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది.

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ మాట్లాడుతూ.....కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ టీం ద్వారా తనకి చేస్తామని తెలిపారు. స్పెషల్ టీం లో గైనకాలజిస్ట్ ప్రోగ్రాం అధికారి మహిళా తహసిల్దార్ మహిళా పోలీస్ అధికారి సఖి కన్సల్టెంట్ డాటా ఎంట్రీ ఆపరేటర్ ఉంటారని అన్నారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమాన విధించబడు తుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్కానింగ్ కేంద్రాలలో కచ్చితంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ధరల పట్టిక, సరేనా రికార్డుల నిర్వహణ ఉండాలని, ప్రతి నెల జరిగే స్కానింగ్ వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరించే నేరమని, ఇచ్చట పుట్టబోయే బిడ్డ ఆడ మగ అని చెప్పకూడదు అని బోర్డులు స్కానింగ్ కేంద్రాలలో ప్రదర్శించాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందో పరిశీలిస్తామని డి.ఎం.హెచ్.ఓ అన్నారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, డ్రగ్ ఇన్స్పెక్టర్ తో సమన్వయం చేసుకుంటూ అబార్షన్ మాత్రల అమ్మకాలపై పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఐ.ఆర్.సి.ఎస్. జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లాస్ మహిళా సమైక్య అధ్యక్షురాలు సరస్వతి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ బి. వాణిశ్రీ, సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# శివాలయంలో భక్తులకు మహా అన్నదానం



**అగ్నిధార న్యూస్ మంథని :** స్థానిక శ్రీ శీలేశ్వర-సిద్దేశ్వర ఆలయంలో భక్తులకు లోకే కుటుంబ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా ఆలయంలో శ్రీపార్వతి-పరమేశ్వరుల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించిన మూడు రోజుల అనంతరం ఆలయ నిర్వాహకులైన లోకే కుటుంబ సభ్యులు భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా వారు ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో లోకే రాధా కిషన్ రావు, కొమురవెల్లి విజయ్ కుమార్, వొడ్నాల శ్రీనివాస్, రావికంటి మనోహర్, కొమురవెల్లి జయన్న, రాజు, శ్రీనివాస్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తలుగా ఎదగాలి



### సైన్స్ తో ప్రపంచం ముడిపడి ఉంది

### సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్

**అగ్ని ధార న్యూస్ ,(మంథని) :** గురుకుల విద్యార్థులు శాస్త్రవేత్తల ఎదగాలని మంథని సాంఘిక సంక్షేమ బాలురు గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రిన్సిపాల్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సి వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆనంతరం విద్యార్థులు ఆవిష్కరించిన సైన్స్ ప్రయోగాలను పేరెంట్స్ కమిటి చైర్మన్ మరియు సభ్యులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశంలో గర్వించదగ్గ శాస్త్రవేత్తలలో గొప్ప శాస్త్రవేత్త సి వి రామన్ అని, భౌతిక శాస్త్రంలో రామన్ ఎఫెక్ట్ పైన పరిశోధనలు చేశారని వివరించారు. ఆయన ప్రయోగం విజయవంతమైన రోజున జాతీయ సైన్స్ జరుపుకుంటున్నామని తెలిపారు. ఆయన యొక్క గొప్పతనం గుర్తించి 1930 లో నోబెల్ బహుమతి అయనకు వరించిందని, భారతదేశ ప్రభుత్వం 1954 లో భారతరత్న పురస్కారం అందజేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సరిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రమేష్, పి డి రమేష్, టి జి పి ఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్, మంథని గురుకుల పేరెంట్స్ కమిటి చైర్మన్ ధార మధు, టి జి పి ఏ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మరియు పెద్దపల్లి ఎట్ సుల్తానాబాద్ బాలురు గురుకుల పాఠశాల కళాశాల పేరెంట్స్ కమిటి చైర్మన్ సిలుముల సంజీవ్, మంథని పేరెంట్స్ కమిటి ఉపాధ్యక్షులు కన్నూరి సదయ్య, అధికార ప్రతినిధి కోమటికుంట సతీష్, సహాయ కార్యదర్శులు జంజర్ల శ్రీనివాస్, నల్లి సతీష్, కల్వల రమేష్, కార్యనిర్వహణకార్యదర్శి మద్దెల దివాకర్, పేరెంట్స్ నక్క శంకర్, అసంపల్లి మంజుల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ



**అగ్నిధార న్యూస్ మంథని :** నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అంకరి కుమార్ తెలిపారు. మార్చి 1న శనివారం మంథని సీయోను చర్చిలో అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఐదు రకాల శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందని, సర్ఫ్ తయారు చేయడం, ఫినాయిల్, వాజ్లిన్, జండుబాం, సోప్ ఆయిల్ లాంటి ఐదు రకాల వస్తువులు తయారు చేయడం నేర్పించి వాటికి సంబంధించిన రా మెటీరియల్ ఎక్కడ దొరుకుతుంది లాంటి పూర్తి సమాచారం ఇవ్వడం జరుగుతుందని ఆసక్తి కలిగిన నిరుద్యోగ మహిళలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ, వివరాలకు 9440449386 సంప్రదించాలని అయన కోరారు.

# నేడు కల్వకుర్తి నియోజకవర్గంలో సుంకిరెడ్డి పర్యటన



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** ఆమనగల్ పట్టణ కేంద్రంలోని అరబిందో హై స్కూల్ సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి ఉదయం 9:30 నిమిషాలకు పాల్గొననున్నారు.అనంతరంఇబ్రహీంపట్నంలో టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకి మధ్యాహ్నం 02:00 గం.లకు హాజరు కానున్నారు.కావున ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందుబాటులో ఉన్న అభిమానులు, శ్రేయోభి లాషులందరు పాల్గొనగలరని ఆయన కార్యాలయం నుండి ఒక ప్రకటనలో తెలిపారు.

## హరీష్ రావు నుంచి ప్రాణహాని ఉందని ఫిర్యాదు

**హైదరాబాద్ :** తెలంగాణ మాజీ మంత్రి హరీష్ రావుపై మరో కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత చక్రధర్‌గౌడ్ ఫిర్యాదు మేరకు హైదరాబాద్ లోని బాచుపల్లి పోలీసులు బీఆర్ఎస్ నేత హరీష్ రావుపై కేసు నమోదు చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు సహా మరో ముగ్గురి నుంచి ప్రాణహాని ఉందని బాచుపల్లి పోలీసులను చక్రధర్ గౌడ్ ఆశ్రయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సంతోష్ కుమార్, హరీష్ రావు, రాములు, వంశీలపై కేసు నమోదైంది. బీఎన్ఎస్ యాక్ట్ ప్రకారం హరీష్ రావు పై 351 (2) ఖీ/చి 3, (5) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ -1 వంశీ కృష్ణ, ఏ3 సంతోష్ కుమార్, ఏ4గా పరుశురాములు పేర్లను చేర్చిన పోలీసులు ఏ2గా హరీష్ రావు పేరు చేర్చారు. గతంలో హరీష్ రావుపై ఫోన్ టాపింగ్ ఆరోపణలు చేశారు చక్రధర్ గౌడ్. తన ఫోన్ ట్యాప్ చేసి తన భార్యతో, బంధువులతో జరిపిన ఫోన్ సంభాషణలను విన్నారని.. కోర్టు చర్యలు తీసుకోవాలని పోలీసులతో పాటు న్యాయస్థానాన్ని సైతం చక్రధర్ గౌడ్ ఆశ్రయించడం తెలిసిందే. తాజాగా హరీష్ రావు సహా కొందరి నుంచి ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేయడం కలకలం రేపుతోంది.

## మార్క్ చూపించిన మీనాక్షి

**హైదరాబాద్ :** డప్పుచప్పుళ్లు లేవు.. దండలు, సన్మానాలు లేవు, స్పెషల్ ఫ్లయిట్ లేదు.. కన్వాయ్, సెక్యూరిటీ లేదు.. సాధారణ కాంగ్రెస్ కార్యకర్తలా హైదరాబాద్‌లో ల్యాండ్ అయ్యారు. ఆమె పేరే మీనాక్షి నటరాజన్. తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌చార్జ్. వచ్చీ రావడంలోనే తన మార్క్ ఏంటో చూపించారు.టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం కోసం హైదరాబాద్‌కు మీనాక్షి నటరాజన్ వచ్చారు. దిల్‌కుశ్ గెస్ట్‌హౌస్‌లో మీనాక్షి నటరాజన్‌ను కలుసుకున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సీఎం రేవంత్ వెంట పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఉన్నారు. అయితే ఈ భేటీకి అద్దంకి దయాకర్‌ను తన వెంట తీసుకెళ్లారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది.కాగా, తమ పార్టీలో అంతర్గత రాజకీయాలు లేవని మీనాక్షి నటరాజన్ చెప్పారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయనీ,అందరి అభిప్రాయాలకు సముచిత స్థానం ఉంటుందని చెప్పారు. అటు మీనాక్షి రాకపై కాంగ్రెస్ నేతలు స్పందించారు. ప్రభుత్వాన్ని, పార్టీని మీనాక్షి నటరాజన్ సమన్వయం చేస్తారని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి అన్నారు.పార్టీలో ఇప్పటి వరకూ జరిగిన వాటి గురించి మర్చిపోండి. ఇకపై మీనాక్షి ఆధ్వర్యంలో కార్యకర్తలకు న్యాయం జరుగుతుందన్నారు. మీనాక్షి నటరాజన్ బాగా పనిచేస్తారనే నమ్మకం ఉందని జగ్గారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీ బ్యాలెట్ బాక్సులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సులకు యాక్సిడెంట్

**కరీంనగర్ :** తెలంగాణ రాష్ట్రంలో గురువారం (ఫిబ్రవరి 27) పట్టభద్ర, ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అయితే ఎన్నికల విధులు ముగించుకుని బ్యాలెట్ బాక్సులను అప్పగించేందుకు వెళ్తున్న 2 ఆర్టీసీ బస్సులకు అనుకోని రీతిలో ప్రమాదం జరిగింది. దీంతో బస్సులోని ఎన్నికల సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. అసలేం జరిగిందంటే..తెలంగాణలోని పలు జిల్లాల మాదిరిగానే గురువారం సాయంత్రం కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్,నిమాజామాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజక వర్గాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిశాయి.



# 'రజినీకాంత్ కూలీ మూవీ.. అందుకే సెట్‌కు వెళ్లానన్న హీరో'

టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ తాజాగా మజాకా మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. నక్కిన త్రినాథరావు డైరెక్షన్‌లో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ సినిమాలో రీతూవర్మ హీరోయిన్‌గా నటించారు. మన్మధుడు హీరోయిన్ అన్షు కీలక పాత్రలో కనిపించారు. అయితే ఇటీవల తన మూవీ ప్రమోషన్లలో భాగంగా పలు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా తనకెదురైన ఓ ప్రశ్నకు సందీప్ సమాధానమిచ్చారు. రజినీకాంత్ కూలీ మీరు నటిస్తున్నారా? ??అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. తనపై వస్తున్న వార్తలపై సందీప్ కిషన్ క్లారిటీ ఇచ్చారు. ఇంతకీ ఆయన ఏమన్నారో మనం ఓ లుక్కేద్దాం. రజినీకాంత్ మూవీ కూలీలో తాను నటించడం లేదని సందీప్ కిషన్ అన్నారు. డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ తన ఫ్రెండ్ కావడంతోనే కూలీ సెట్‌కు వెళ్లానని తెలిపారు. ఈ చిత్రంలో తన పాత్రపై వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలేనని వెల్లడించారు. నేను దాదాపు 45 నిమిషాల పాటు కూలీ సినిమాను వీక్షించానని సందీప్ వివరించారు. ఈ మూవీ కచ్చితంగా రూ.1000 కోట్ల మార్క్‌ను అధిగమిస్తుందని తెలిపారు. రజినీకాంత్ సార్ ఖాతాలో మరో బ్లాక్ బస్టర్ ఖాయమని మన యంగ్ హీరో తన అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో లోకేశ్ కనగరాజ్‌తో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. కాగా.. కూలీ మూవీ సెట్స్ నుంచి లోకేష్ కనగరాజ్, సూపర్ స్టార్ రజనీకాంత్‌తో సందీప్ కిషన్ ఉన్న ఫోటో వైరల్ కావడంతో ఆయన నటిస్తున్నారంటూ వార్తలొచ్చాయి. సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తోన్న కూలీ చిత్రంలో అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, శృతి హాసన్, సత్యరాజ్ లాంటి అగ్రతారలు నటిస్తున్నారు. ఇదిలా ఉంటే పూజా హెగ్డే అధికారికంగా ఈ ప్రాజెక్ట్‌లో చేరింది. ఈ విషయాన్ని ఫిబ్రవరి 27 న మేకర్స్ వెల్లడించారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్కరం బంగారం స్మగ్లింగ్ మాఫియా చుట్టూ తిరిగే యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నరు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ సంగీతమందిస్తున్నారు.



# మనసు మార్చుకుంటున్న వీరమల్లు ?

ఫిబ్రవరి నెల అయిపోయింది. మార్చిలోకి అడుగుపెట్టబోతున్నాం. ముందు నుంచి చెబుతూ వచ్చిన ప్రకారమైతే హరిహర వీరమల్లు విడుదలకు ఇంకో 27 రోజులు మాత్రమే ఉంది. ఇంకొంత షూట్ బాలన్స్ ఉందని టాక్. పవన్ కళ్యాణ్ మరో నాలుగైదు రోజులు డేట్స్ ఇస్తే అయిపోతుందట. కానీ ఆరోగ్యం, అసెంబ్లీ సమావేశాలు తదితర కారణాలు స్పీడ్ బ్రేకర్స్ లా మారాయి. ఈ నేపథ్యంలో ఇచ్చిన మాట ప్రకారం వీరమల్లు రావడం అనుమానంగానే ఉంది. అందుకే మార్చ్ 28, 29 రావాలని ఫిక్సయిపోయిన నితిన్ రాబిన్ హుడ్, సితార సంస్థ మ్యాడ్ స్క్వేర్ రెండూ ప్రమోషన్ల వేగాన్ని అమాంతం పెంచే పనిలో పడ్డాయి. ఒకవేళ వీరమల్లు వాయిదా తప్పని పక్షంలో ఏప్రిల్ 11, 18 రెండు తేదీలను పరిశీలిస్తున్నట్టు సమాచారం. అనుష్క ఘాటీ కనక మూడో వారం నుంచి తప్పుకుంటే ఆ డేట్ సానుకూలంగా ఉంటుంది. కానీ ప్రస్తుతానికి యువి క్రియేషన్స్, దర్శకుడు క్రిష్ పోస్ట్ పోన్ గురించి ఎలాంటి సూచనలు ఇవ్వడం లేదు. నిర్ణయం మార్పు లేదనే తరహాలోనే సంకేతం ఇస్తున్నారు. ఒకవేళ పదకొండు అనుకుంటే కేవలం రెండు వారాల సమయం సరిపోతుందా అంటే ఠక్కున చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటిదాకా టీజర్, రెండు లిరికల్ వీడియోస్ మాత్రమే వచ్చాయి. అసలైన ట్రైలర్ ఎప్పుడు వస్తుందో క్లారిటీ లేదు. సో ఏదో ఒకటి నిర్మాత ఏఎం రత్నం టీమ్ నుంచి అఫీషియల్ నోట్ రావడం అవసరం. ఒకవేళ మార్చి 28 అనుకుంటే పబ్లిసిటీ ప్లాన్ మార్చుకోవాలి. లేదంటే మారిన సంగతిని ప్రకటించాలి. హైప్ విషయంలో ఇంకా వెనుకబడే ఉన్న హరిహర వీరమల్లు ఓపెనింగ్స్ పరంగా ఫ్యాన్స్, జనసేన వర్గాల నుంచి మద్దతు పుష్కలంగా ఉంటుంది.

'రజినీకాంత్ కూలీ మూవీ.. అందుకే సెట్‌కు వెళ్లానన్న హీరో'

టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ తాజాగా మజాకా మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. నక్కిన త్రినాథరావు డైరెక్షన్‌లో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ సినిమాలో రీతూవర్మ హీరోయిన్‌గా నటించారు. మన్మధుడు హీరోయిన్ అన్షు కీలక పాత్రలో కనిపించారు. అయితే ఇటీవల తన మూవీ ప్రమోషన్లలో భాగంగా పలు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా తనకెదురైన ఓ ప్రశ్నకు సందీప్ సమాధానమిచ్చారు. రజినీకాంత్ కూలీ మీరు నటిస్తున్నారా? ??అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. తనపై వస్తున్న వార్తలపై సందీప్ కిషన్ క్లారిటీ ఇచ్చారు. ఇంతకీ ఆయన ఏమన్నారో మనం ఓ లుక్కేద్దాం. రజినీకాంత్ మూవీ కూలీలో తాను నటించడం లేదని సందీప్ కిషన్ అన్నారు. డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ తన ఫ్రెండ్ కావడంతోనే కూలీ సెట్‌కు వెళ్లానని తెలిపారు. ఈ చిత్రంలో తన పాత్రపై వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలేనని వెల్లడించారు. నేను దాదాపు 45 నిమిషాల పాటు కూలీ సినిమాను వీక్షించానని సందీప్ వివరించారు. ఈ మూవీ కచ్చితంగా రూ.1000 కోట్ల మార్క్‌ను అధిగమిస్తుందని తెలిపారు. రజినీకాంత్ సార్ ఖాతాలో మరో బ్లాక్ బస్టర్ ఖాయమని మన యంగ్ హీరో తన అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో లోకేశ్ కనగరాజ్‌తో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. కాగా.. కూలీ మూవీ సెట్స్ నుంచి లోకేష్ కనగరాజ్, సూపర్ స్టార్ రజనీకాంత్‌తో సందీప్ కిషన్ ఉన్న ఫోటో వైరల్ కావడంతో ఆయన నటిస్తున్నారంటూ వార్తలొచ్చాయి. సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తోన్న కూలీ చిత్రంలో అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, శృతి హాసన్, సత్యరాజ్ లాంటి అగ్రతారలు నటిస్తున్నారు. ఇదిలా ఉంటే పూజా హెగ్డే అధికారికంగా ఈ ప్రాజెక్ట్‌లో చేరింది. ఈ విషయాన్ని ఫిబ్రవరి 27 న మేకర్స్ వెల్లడించారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్కరం బంగారం స్మగ్లింగ్ మాఫియా చుట్టూ తిరిగే యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నరు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ సంగీతమందిస్తున్నారు.



# కళ్యాణ్ రామ్ 21 ఆలస్యానికి కారణమేంటి



నందమూరి కళ్యాణ్ రామ్ తెర మీద కనిపించి ఏడాది దాటేసింది. 2023 డిసెంబర్ లో డెవిల్ రిలీజయ్యాక మళ్ళీ దర్శనం లేదు. దీంతో పాటు అదే ఏడాది అమిగోస్ రూపంలో మొత్తం రెండు ఫ్లాపులు చవి చూసి కొంత బ్రేక్ తీసుకున్నాడు. అయితే తన ఇరవై ఒకటవ సినిమా మీద మంచి అంచనాలే నెలకొన్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్ టైనర్ సంవత్సరానికి పైగానే నిర్మాణంలో ఉంది. పలు టైటిల్స్ ప్రచారంలోకి వచ్చాయి. మెరుపు, రుద్ర అంటూ ఫిలిం నగర్ లో మాట్లాడుకున్నారు కానీ ఫైనల్ గా ఏది ఫిక్స్ చేస్తారనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదు. షూట్ చివరి దశకు చేరుకుంది. మేజర్ ఫేమ్ సయీ మంజ్రేకర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీలో మరో ప్రధాన ఆకర్షణ సీనియర్ హీరోయిన్ విజయశాంతి. సరిలేరు నీకెవ్వరు తర్వాత ఎట్టి పరిస్థితుల్లో నటించను అని చెప్పిన రాములమ్మ ఈ కళ్యాణ్ రామ్ కథ విపరీతంగా నచ్చడం వల్ల ఓకే చెప్పారు. పైగా కర్తవ్యం పోలీస్ ఆఫీసర్ వైజయంతి పాత్రని రీ క్రియేట్ చేయడంతో ప్రత్యేక అంచనాలు నెలకొన్నాయి. విరూపాక్ష, మంగళవారం ఫేమ్ అజనీష్ లోకనాథ్ సంగీతం సమకూర్చడం మరో అట్రాక్షన్. ఇన్ని ప్రత్యేకతలు ఉన్నప్పుడు సరైన రీతిలో ప్రమోషన్ చేసుకుంటే ఖచ్చితంగా అంచనాలు రేపొచ్చు. ఆలస్యానికి పలు కారణాలు వినిపిస్తున్నాయి. ఓటిటి డీల్ తో పాటు వేసవి మొత్తం పెద్ద సినిమాలతో రిలీజ్ డేట్లు లాకైపోవడంతో సరైన తేదీ కోసం చూస్తున్నారట. దేవరతో తమ్ముడు జూనియర్ ఎన్టీఆర్ బ్లాక్ బస్టర్ అందుకున్నాక అన్న కళ్యాణ్ రామ్ హిట్ కొట్టాలని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com